" Salute to Police Martyrs, Police Commemoration Day 21st Oct -2021"

SAGAR BOREWELLS
Pro. M.Rameshbabu

Ph: 7981075683, 9652246869
Mangalagiri

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

Salute to Fallen HERO'S, Police Commemoration Day 21st Oct -2021"

Ph: 0866-2452129, Vijayawada

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):46 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం18-ఆదివారం24,అక్టోబర్ 2021

## టీడీపీ బూతు వ్యాఖ్యలపై.. చంద్రబాబు క్షమాపణ చెప్పాలి - సజ్జల రామకృష్ణారెడ్డి

- **సీఎంపై ఉద్దేశపూర్వకంగానే పట్టాభి అనుచిత వ్యాఖ్యలు చేశారు - సజ్జల**



**రాజధాని వార్తలు, అమరావతి:** సీఎం జగన్‌ను ఏకవచనంతో దూషిస్తూ టీడీపీ నేత పట్టాభి చేసిన అనుచిత వ్యాఖ్యలపై చంద్రబాబు వెంటనే క్షమాపణ చెప్పాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. పట్టాభి వ్యాఖ్యలు ప్రజలకు విస్మయం కల్గించాయన్నారు. కొన్ని నెలలుగా పట్టాభి ఉద్దేశ్యపూర్వకంగానే అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని మండిపడ్డారు. పట్టాభి మాట్లాడిన బూతులు, రెచ్చగొట్టిన తీరును ప్రజలందరూ చూశారన్నారు. సీఎం జగన్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు జీర్ణించుకోలేక శాంతియుతంగా నిరసన చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ కార్యకర్తలు దాడులు చేశారన్నారు.

**నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు**

టీడీపీ బూతు వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చిందని సజ్జల వెల్లడించారు. ఎప్పుడూ హైదరాబాద్‌లో ఉండే చంద్రబాబు, సోమవారం విజయవాడలో అకస్మాత్తుగా ఎందుకు దిగారని.. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో ఏ మంటలు పెట్టడానికి ఏపీలో అడుగుపెట్టారని ఆయన ప్రశ్నించారు. రెండున్నరేళ్లుగా, అందులోనూ ఏడాదిన్నర కోవిడ్ కాలంలో కూడా చెక్కుచెదరని నిశ్చయంతో పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం మీద, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడలేక చంద్రబాబు దిగజారి వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని బాబు అంటున్నారని.. కానీ, నిజానికి విఫలమైంది చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్ అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఒక్కటంటే ఒక్క పథకం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టలేకపోయారని సజ్జల విమర్శించారు. ప్రతి ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలవుతున్నందుకు చంద్రబాబు ఇప్పటికైనా సిగ్గుపడాలన్నారు.

- **ముఖ్యమంత్రి పై అసభ్య దూషణలతో దుష్ట సంప్రదాయానికి తెరలేపిన టీడీపీ**
- **అప్రజాస్వామిక ప్రణాళిక లతో ప్రభుత్వాన్ని అస్థిపరచాలని కుట్ర**
- **ప్రభుత్వ కార్యక్రమాలను పక్కదారి పట్టించేలా ఉంది**
- **అసభ్య పదజాల లక్ష్యాలేంటి ?**
- **బాధ్యత లేని టీడీపీ**
- **విలువలు లేని రాజకీయాలు చేస్తున్న టీడీపీ**
- **పట్టాభి తిట్లను సమర్థిస్తున్న చంద్రబాబు**
- **శాంతి భద్రతల సమస్య సృష్టించడానికే టీడీపీ ప్రణాళికలు**
- **సీఎం పై పట్టాభి వ్యాఖ్యలు తప్పని, క్షమించమని చంద్రబాబు కోరితే హుందాగా ఉండేది**

- హుస్సేన్ ఖాన్, ఎడిటర్, రాయపూడి

2లో

Rajadhani Vartalu Salutes to our Fallen Police HERO's, "Police Commemoration Day 21st Oct, 2021"

# భారీ రిక్రూట్‌మెంట్..కొలువుల జాతర

- **వైద్య ఆరోగ్య శాఖలో భారీ రిక్రూట్‌మెంట్‌కు సన్నద్ధం.. 11,775 పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం**
- **నేడో రేపో ఆర్థికశాఖ ఉత్తర్వులు.. ఆ వెంటనే నోటిఫికేషన్ జారీ**
- **గతంలోనే కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు 9,700 వైద్య పోస్టుల భర్తీ**
- **ఏఎన్ఎంలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ల పోస్టులు వాటికి అదనం**
- **కొత్త పీహెచ్‌సీలు సిద్ధం కాగానే మరో 3,176 పోస్టుల భర్తీ**

అమరావతి: ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ గ్రామ స్థాయిలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ నుంచి మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు జిల్లా, ఏరియా, బోధనాస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో భారీ రిక్రూట్‌మెంట్‌కు ఆమోదం తెలిపారు. ఒకేసారి ఏకంగా 11,775 వైద్య పోస్టుల భర్తీకి సీఎం అంగీకారం తెలిపారు.

పోస్టుల భర్తీకి ఇప్పటికే ఆమోదం తెలిపిన ఆర్థిక శాఖ నేడో రేపో ఉత్తర్వులు జారీ చేయనుందని, ఆ వెంటనే నోటిఫికేషన్ ఇస్తామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్ వెల్లడించారు. మరోవైపు వీటికి అదనంగా కొత్త పీహెచ్‌సీల నిర్మాణం కొనసాగుతున్నందున మరో 3,176 పోస్టులను కూడా తరువాత భర్తీ చేయనున్నట్లు వివరించారు. గత సర్కారు ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోగా రద్దు చేసి ఔట్‌సోర్సింగ్‌కు అవకాశం కల్పించింది. ఇందుకు భిన్నంగా ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలందించేందుకు డాక్టర్లతో పాటు నర్సులు, పారామెడికల్ సిబ్బంది సహా ఇతర ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు.

- **ఏటా వేతనాలకు అదనంగా రూ.726.34 కోట్లు**

ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందికి ఏటా వేతనాల రూపంలో



రూ.2,753.79 కోట్లు చెల్లిస్తుండగా కొత్తగా భర్తీ చేసే పోస్టులకు ఏటా అదనంగా రూ.726.34 కోట్ల వ్యయం కానుందని అధికారులు అంచనా వేశారు.

- **వైద్య శాఖలో అతి పెద్ద భర్తీ**



వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆస్పత్రుల్లో పోస్టుల భర్తీకి సంబంధించి ఇది అతి పెద్ద ప్రక్రియ కావడం విశేషం. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు కోవిడ్ సమయంలో మెరుగైన వైద్య సేవలందించేందుకు గతంలోనే 9,700 రెగ్యులర్ పోస్టులను భర్తీ చేశారు. ఇప్పుడు అంతకు మించి పోస్టుల భర్తీ చేపడుతున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు ఒకరు చొప్పున దాదాపు 15,000 మంది ఏఎన్ఎంలు, 7 వేల మందికిపైగా మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ల సేవలు అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం గతంలోనే చర్యలు చేపట్టింది.

గతంలో మండల స్థాయిలో పీహెచ్‌సీల్లో ఏఎన్ఎంలు సేవలు అందిస్తుండగా వాటిని గ్రామాలకు విస్తరించారు. సచివాలయాల వ్యవస్థ ప్రవేశపెట్టిన తరువాత గ్రామ, వార్డు సచివాలయాలకు ఒకరు చొప్పున ఏఎన్ఎంల సేవలు అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గ్రామీణ వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లోనూ బీఎస్సీ నర్సింగ్ అర్హతతో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌ను ప్రభుత్వం నియమిస్తోంది. హెల్త్ అసిస్టెంట్‌తో పాటు ఆశా వర్కర్లు కూడా క్లినిక్‌లో సేవలందిస్తారు.

క్లినిక్‌లో నిరంతరం ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటూ 12 రకాల వైద్య సేవలు అందిస్తారు. 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. 65 రకాల మందులను సమకూర్చడంతోపాటు 57 రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్‌మెంట్‌లను అందుబాటులో ఉంచుతారు. విలేజ్ క్లినిక్స్‌ను పీహెచ్‌సీలు, ల్యాబ్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానించడంతోపాటు టెలిమెడిసిన్ సదుపాయాలను కల్పించారు. మండలానికి రెండు పీహెచ్‌లను అందుబాటులోకి తేవడమే కాకుండా ఒక్కో పీహెచ్‌సీలో ఇద్దరు చొప్పున డాక్టర్లు సేవలందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

# ఎన్నారై హాస్పిటల్‌లో 1000 లీటర్ల ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభోత్సవం

**రాజధాని వార్తలు:** మంగళగిరి ఎన్నారై హాస్పిటల్ నందు 1000 లీటర్ల ఆక్సిజన్ ప్లాంట్ ను గుంటూరు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ఎన్నారై హాస్పిటల్ యాజమాన్యం సియస్ఆర్ నిధులతో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఆక్సిజన్ విలువ కరోనా వ్యాధి వలన మనందరికీ బాగా తెలిసిందని రానున్న రోజులలో ఆక్సిజన్ కొరత ఉండకుండా ఈ ఆక్సిజన్ ప్లాంట్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రతి 100 పడకల హాస్పిటల్ వాళ్ళు కూడా ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినందుకు ఎన్నారై యాజమాన్యాన్ని , వైద్యులను అభినందించారు. జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలందరూ ఎన్నారై ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని, పౌరులందరూ వ్యాధుల



బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, పోషిక ఆహారంతో పాటు రోజు ఒక గంట సేపు వ్యయం చేసి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవాలని ప్రజలను కోరారు.

ఆసుపత్రి ప్రెసిడెంట్ డాక్టర్ యం.నరసరాజు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి అత్యున్నత వైద్యసేవలు అందిస్తున్నామని, ముఖ్యంగా కోవిడ్-19 వ్యాధి కి గురైన వేలమందికి సేవలందించామని, ఇప్పుడు ప్రారంభమైన ఆక్సిజన్ ప్లాంట్ ద్వారా రోగులకు ఆక్సిజన్ కొరత లేకుండా వైద్యం అందించటమే కాకుండా స్థానిక ఆసుపత్రులకు కూడా అందజేయగలమని తెలిపారు. హాస్పిటల్ లో ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటానికి సహకరించిన యాజమాన్యానికి , అలాగే ప్రారంభోత్సవానికి విచ్చేసిన స్థానిక మంగళగిరి యం.యల్ఏ. ఆళ్ల రామకృష్ణా రెడ్డి ని ,జిల్లా కలెక్టర్ వివేక్ ను ధన్యవాదాలు తెలిపారు.

# పట్టాభి అనుచిత వ్యాఖ్యలు

- **పట్టాభి అనుచిత వ్యాఖ్యలు:**
- **ఏపీవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఆందోళన**

తిరుపతి: ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రిపై పట్టాభి అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. గత కొన్ని నెలలుగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న టీడీపీ నేత పట్టాభి.. ఇవాళ మరింత దిగజారి సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. సీఎంను ఏకవచనంతో దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో వైఎస్సార్‌సీపీ నిరసనలు చేపట్టారు. నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారు.

తిరుపతి: సీఎంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు.. చంద్రబాబు నాయుడు దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. తిరుపతి ఆర్టీసి బస్టాండ్ కూడలి లోని గాంధీ విగ్రహం ముందు చంద్రబాబు నాయుడు, టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. పట్టాభి తెలుగుదేశం పార్టీలో పెయిడ్ ఆర్టిస్ట్ అని విమర్శించారు. నిరసన కార్యక్రమం లో పెద్దఎత్తున వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు..

విశాఖ: విశాఖపట్నంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆందోళనలు నిర్వహించారు. చంద్రబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పట్టాభి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కర్నూలు: టీడీపీ నేతలు హద్దులు దాటి ప్రవర్తిస్తున్నారని హాఫీజ్‌ఖాన్ మండిపడ్డారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. బాబు డైరెక్షన్‌లో ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాస్తోందని హాఫీజ్‌ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అంజుమన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ

- **మొహమ్మద్ ప్రవక్త జీవితం సర్వమానవాళికి అనుసరణీయం**
- **విద్యతోనే పేదరిక నిర్మూలన.**
- **నేటి యువత మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలి.**
- **ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)**





**రాజధాని వార్తలు, మంగళగిరి:** అత్యంత దయామయుడు, కరుణామయుడైన అల్లాహ్ మానవుల కోసం ఎందరో ప్రవక్తలను పంపారని, అయితే వారిలో అంతిమ దైవ ప్రవక్త మొహమ్మద్ ప్రవక్త (స.అ.సం) జీవితం సర్వమానవాళికి అనుసరణీయమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) పేర్కొన్నారు. మిలాదున్నబీ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా కమ్యూనిటీ హాల్ ఆవరణలో అంజుమన్ -యి- ఇమాయతుల్ ఆధ్వర్యంలో మంగళవారం ముస్లిం విద్యార్థిని, విద్యార్థులకు షుమారు రూ.5 లక్షల విలువైన ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్కే ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం విద్యార్థినీ, విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రేమ, దయ, శాంతి, సహనం ఎక్కడ ఉంటాయో అక్కడ ఆ దైవం ఉంటాడన్నారు. నేటి సమాజంలో ప్రేమ, అభిమానం, ఆప్యాయత తగ్గిపోతోన్నాయని, అవి తిరిగి పొందాలంటే మొహమ్మద్ ప్రవక్త (స.అ.సం.) బోధనలను పాటించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. సమాజంలో పేదరికం పోవాలంటే విద్య అనేది అతి ముఖ్యమైన సాధనమని, అటువంటి విద్యకు స్త్రీ, పురుష అనే బేధం లేదన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, తద్వారా విజ్ఞానం, వినయం వస్తుందన్నారు. ఎక్కడ విజ్ఞానం వినయం ఉంటాయో అక్కడ దేవుడు ఉంటాడు అనే విషయాన్ని అందరూ గ్రహించాలన్నారు. సమాజంలో మంచి, చెడు, ధర్మం, అధర్మం వంటి వాటిని తెలుసుకోవాలన్న కచ్చితంగా చదువుకోవాలని చెప్పారు.

ఆరవ శతాబ్దంలోనే విద్య యొక్క ప్రాముఖ్యత గురించి మొహమ్మద్ ప్రవక్త (స.అ.సం)చెప్పారంటే సామాన్య విషయం కాదన్నారు. ముస్లిం సమాజం పట్ల బయట ప్రపంచంలో కొన్ని అపోహలు ఉన్నాయని, అయితే అవి తప్పు అన్నారు.

భావితరాలు మరిచిపోలేని ఎందరో గొప్ప వ్యక్తులు ముస్లింలలో కూడా ఉన్నారని, వారిలో ఒకరు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలామ్ ఒకరని గుర్తు చేశారు. అత్యంత పేదరికం నుంచి దేశంలోనే అత్యంత స్థానం రాష్ట్రపతి స్థానాన్ని పొందాడంటే ఆయన కష్టపడి నేర్చుకున్న విద్య మాత్రమేనని,మరొక అద్భుతమైతే కాదన్నారు. ఒక చిన్న వార్డు నెంబర్ గా గెలిస్తేనో, లేక కార్పొరేటర్ గా గెలిస్తేనో, లేక ఎమ్మెల్యే గా గెలిస్తేనో కోటాను కోట్ల సంపాదన వెనుక వేసుకుంటున్నారని, అయితే భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ తొడుక్కునే ఆరు కోట్లు మాత్రమే వెనుక వేసుకొన్న ఈతరం గొప్ప మహనీయుడని కొనియాడారు. హోదాలు, పదవులు, శాశ్వతం కాదని ప్రతి ఒక్క మనిషి మతాన్ని, కులాన్ని గౌరవించిన వ్యక్తి అబ్దుల్ కలామ్ మాత్రమే నన్నారు. మొహమ్మద్ ప్రవక్త (స.అ.సం )చూపిన మార్గంలో చదువుకున్న చిన్న నాటి ఒక పేపర్ బాయ్ ... 104 ఉపగ్రహాలను ఒకే రాకెట్ ద్వారా పంపిన గొప్పశాస్త్రవేత్తగా ఎదిగారంటే ఆయన కృషి ఏపాటిదో నేటితరం విద్యార్థినీ విద్యార్థులు గ్రహించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అంజుమన్ సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు కార వేతనాలను పంపిణీ చేయడం ఎంతైనా అభినందనీయమని కొనియాడారు. రాష్ట్రంలో ముస్లింలకు నాలుగున్నర శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి కే దక్కిందని, ఎంతో మంది ముస్లింలు ఉద్యోగ అవకాశాలను పొందారని గుర్తు చేశారు. ఆనాడు వైయస్సార్ నాటిన బీజం... భవిష్యత్తులో మహా వృక్షమై ఎందరికో నీడ నిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో జెఐహెచ్ రాష్ట్ర అధ్యక్షులు రఫీఖ్, తహశీల్దార్ జీవీ రామ్ ప్రసాద్, స్టేట్ వెల్ఫేర్ అధికారి మస్తాన్ షరీఫ్, అంజుమన్ అధ్యక్ష,కార్యదర్శులు ఖాదర్ బాబు,అస్గర్ అలీ, ముస్లిం పెద్దలు ఇక్బాల్ అహ్మద్, అలీబాషా, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

N.R.I Academy Of Sciences
91 8645-230101,230102

## షేక్ హాజీ హనీఫ్ అభ్యుదయ వేదిక ఆధ్వర్యంలో డే నైట్ వాలిబాల్ టోర్నమెంట్

- ముఖ్యఅతిథి గా యంటియంసి కమీషనర్ రవిచంద్రా రెడ్డి
- ఫోటోలు,వీడియో : facebook.com/rajadhanivartaludaily

**రాజధాని వార్తలు, నుల్కపేట, గుంటూరు జిల్లా:** ఇటీవల స్థానిక నులకపేటలోని హాజీ హనీఫ్ వాలీబాల్ ప్రాంగణంలో ఒక రోజు వాలిబాల్ పోటీలను నిర్వహించారు. తెనాలి, విజయవాడ వాలిబాల్ జట్లు పాల్గొన్నాయి. సీనియర్ ప్లేయర్








ఐన హనీఫ్ వాలిబాల్ పై అభిమానంతో తన సొంత స్థలంలో, స్వంత నిధులతో వాలిబాల్ కోర్ట్ ను నిర్మించారు. తరచూ వాలిబాల్ పోటీలను నిర్వహించి వాలీబాల్ ఆటకు ప్రోత్సాహం అందిస్తున్నారు. వాలిబాల్ నేర్చుకునే స్థానిక యువకులకు ఇదొక మంచి ప్రాంగణం. సీనియర్ ప్లేయర్స్ పర్యవేక్షణలో యువకులకు శిక్షణ ఇస్తామని హాజీ హనీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెనాలి, విజయవాడ జట్టులను యంటియంసి కమీషనర్ రవిచంద్రా రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేసారు. క్రీడాకారులను సన్మానించిన కమీషనర్ స్థానిక వాలీబాల్ కోర్ట్ ను నిర్వహిస్తున్న హనీఫ్ ను అభినందించారు. మరింతమంది వాలిబాల్ నేర్చుకుని జిల్లా, రాష్ట్ర, దేశంలో నిర్వహించే పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ అనంతరం హాజీ హనీఫ్ అభ్యుదయ వేదిక అందరికి భోజన ఏర్పాట్లు చేసింది. ఈ ఒక రోజు టోర్నమెంట్ లో సింగా రావు, ఇండియన్ కెప్టెన్‌బీ విజయ్ చంద్, ఇండియా ప్లేయర్‌బీ డేనియల్, ఇంటర్నేషనల్ రిఫరీబీ దయాకర్ రావు, కృష్ణా జిల్లా సెక్రటరీబీ కిషోర్, సీనియర్ నేషనల్ ప్లేయర్‌బీ బి.శ్రీనివాసరావు, సీనియర్ నేషనల్స్ గోల్డ్ మెడలిస్ట్‌బీశ్రీను, సీనియర్ నేషనల్స్‌బీ కోటేశ్వర్ రావు, జూనియర్ ఇండియా కోచ్, రాజధాని వార్తలు ఎడిటర్ హుస్సేన్ ఖాన్, ఇంకా అనేకమంది విజయవాడ, గుంటూరు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# రాజధాని వార్తలు

## నైతిక విలువలు ఎక్కడ ?

నైతిక విలువలు ఒక వ్యక్తి యొక్క ప్రవర్తనను నియంత్రించే మార్గదర్శకాలు.నీతి అనేది నైతికత. వ్యక్తిగత, సామాజిక స్థాయిలో వర్తించవలసిన నైతిక వ్యవస్థ యొక్క విశ్లేషణను నైతికత తెలుపుతుంది. ఇది ఏమైంది పట్టాభికి? లేజా టీడీపీ అధ్యక్షుడికి ? అతి ముఖ్యమ్కైన న్కైతిక విలువలు న్యాయం, స్వేచ్ఛ, గౌరవం, బాధ్యత, చిత్తశుద్ధి, విశ్వాసం, నిజాయితీ, ఇతర పార్టీలతో లేక ప్రభుత్వంలో ఉన్న నాయకుడినే సంబోధించినప్పుడు గౌరవం ఇవ్వక పోతే ఎలా ? ఆ పార్టీ శ్రేణులను లేక సామాన్య ప్రజలను కూడా రెచ్చగొట్టటమే కదా. కుటుంబం, సామాజిక, పాఠశాల వాతావరణంలో, మీడియా ద్వారా కూడా అనుభవంతో ప్రతి మానవుడి వ్యక్తిగత అభివృద్ధి కి ఈ నైతిక విలువలు దోహదపడతాయి.ఇవి టీడీపీ శ్రేణులలో కొరవడినట్లే అనిపిస్తుంది. అలాగే వ్యక్తికి ఉన్న నమ్మకాలు, భావాలు,ఆసక్తులను నిర్మాణాత్మక రీతిలో ప్రభుత్వ నేతలను నిలదీయవచు. తిట్లతో కనే కాదు. న్యాయం కోసం పోరాడ వచ్చు. అంతేగాని అన్యాయాలకు పార్టీలు మద్దతు మద్దతు ఇవ్వకూడదు. కనీస నైతిక విలువలు, సామూహిక శ్రేయస్సు, సమాజంలో సామరస్యపూర్వక ,శాంతియుత సహజీవనం సాధించడానికి ప్రయత్నించాలి. అంతేగాని సమస్యలను సృష్టించడానికి తన తెలివిని ఉపయోగించవచ్చా ?

ప్రతిపక్ష పార్టీలు వారి సమయస్ఫూర్తిగా వుండి బాధ్యతలను విస్మరించకూడదు. మరి ఆంధ్రా జరుగుతున్నదేమిటి ? బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తే ప్రజలే ఓటు ఆయుధంగా తరిమి వేస్తారు. బాధ్యత మరచి మెజారిటీ ప్రజల అభిప్రాయాలను గౌరవించని వారు నైతిక విలువలకు పాతరేసినట్లే. సాధారణ ప్రజల మధ్య ఉన్న సాంస్కృతిక భేదాలకు మించి, మనమందరం సంఘీభావం లేదా గౌరవం ఏమిటో గుర్తించగల సామర్థ్యం కలిగి ఉన్నాము, అదే విధంగా మంచి లేదా చెడుగా పరిగణించబడే చర్యలను గుర్తించగలము. మరి అలాంటప్పుడు మాట్లాడేటప్పుడు ముందుగా ఆలోచించవలసింది. వ్యక్తి నైతిక తీర్పును ఎదుర్కొన్నప్పుడు, నైతిక సమస్యను అర్థం చేసుకోవడం, ఇతర వ్యక్తులకు హాని కలిగించని ఉత్తమమైన పరిష్కారాన్ని మాటలను చెప్పటం, ఇది ఎందుకు ఉత్తమ పరిష్కారం అవుతుందో చెప్పటం చాలా ముఖ్యం. అది లోపించినప్పుడు సమాజంలో అశాంతిని ప్రేరేపించినట్లే.

ముఖ్యమంత్రి పై అసభ్య దూషణలతో దుష్ట సంప్రదాయానికి తెరలేపిన టీడీపీ. శ్రేణుల అసహనాన్ని తెలుపుతోంది. ప్రతిపక్షం లో ఉండలేని నిరాస్యతను చెప్పకనే చెపుతున్నారు. అప్రజాస్వామిక ప్రణాళిక లతో ప్రభుత్వాన్ని ఆస్తిపరచాలని కుట్ర చేయాలనీ ప్రయత్నించినట్లుంది. ఆలా ప్రవర్తిసే సెల్ఫ్ గోల్ చేసుకున్నట్లే. ప్రభుత్వ కార్యక్రమాలను పక్కదారి పట్టించేలా ఉంది ప్రజలు నిశితంగా గమనిస్తారు. అవసరమైనప్పుడు ఓటు తోనే స్పందిస్తారు. అసభ్య పదజాల లక్ష్యాలేంటి ? ఆలా మాట్లాడితే టీడీపీ శ్రేణుల పరువు గంగలో కలిసినట్లే, బాధ్యత లేని టీడీపీ,బాధ్యతారహితంగా మాట్లాడితే సాధించేదేమిలేదు, అప్రతిష్ట తప్ప. విలువలు లేని రాజకీయాలు చేస్తున్న టీడీపీ. దింతో శాశ్వతంగా ప్రజలకు దూరమయ్యే ఛాన్సుంది. పట్టాభి తిట్లను సమర్థిస్తున్న చంద్రబాబు. దిగువ శ్రేణుల తప్పులను సమర్థిస్తే మొదలికే నష్టం వస్తుందని చంద్రబాబు గమనించలేరా ? శాంతి భద్రతల సమస్య సృష్టించడానికే టీడీపీ ప్రణాళికలు ఇదో అత్యంత పాపం. అశాంతిని ప్రేరేపించే వారు తప్పకుండ శిక్షింపబడతారు. సీఎం పై పట్టాభి వ్యాఖ్యలు తప్పని, క్షమించమని చంద్రబాబు కోరితే హుందాగా ఉండేది. ఆలా అనిపించట్లేదు. పార్టీ శ్రేణుల తప్పులను సమర్థిస్తే ప్రజలే సమాధానమిస్తారు.

- హుస్సేన్ ఖాన్, ఎడిటర్, రాయపూడి

## సంక్షేమ పాలనను చూసి టీడీపీ ఓర్వలేకపోతోంది: సీఎం జగన్

♦ 'జగనన్న తోడు' లబ్ధిదారుల ఖాతాల్లో రూ.16.36 కోట్లు జమ చేసిన సీఎం జగన్

**రాజధాని వార్తలు, అమరావతి:** సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చి.. కుల,మత, ప్రాంతం, పార్టీలతో నిమిత్తం లేకుండా పథకాలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 'జగనన్న తోడు' కార్యక్రమంలో బుధవారం ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పాలనను చూసి టీడీపీ ఓర్వలేకపోతోందన్నారు.

ప్రతిపక్షం ఎలా తయారయిందో ప్రజలు చూస్తున్నారు.బూతులు తిడుతూ ప్రతిపక్ష నేతలు రాజకీయాలు చేస్తున్నారు. ఎవరూ మాట్లాడని బూతులను ప్రతిపక్షం మాట్లాడుతోంది. గతంలో మేం కూడా ప్రతిపక్షంలో ఉన్నాం. ఇలాంటి బూతులు మేం ఎప్పుడూ మాట్లాడలేదు. టీడీపీ నేతలు కావాలనే వైషమ్యాలు సృష్టించి రెచ్చగొడుతున్నారు. ప్రతిమాటలోనూ, రాతలోనూ వంచన కనిపిస్తోంది. మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు కూడా టీడీపీ వెనకాడదని సీఎం అన్నారు.



**లబ్ధిదారుల వడ్డీ సొమ్ము జమ చేసిన సీఎం జగన్**

'జగనన్న తోడు' కార్యక్రమంలో భాగంగా లబ్ధి దారుల వడ్డీ సొమ్మును బ్యాంక్ ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారు. బుధవారం క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి రూ.16.36 కోట్లు లబ్ధి దారుల ఖాతాల్లో జమ చేశారు. తొలి విడత 'జగనన్న తోడు' కింద రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 4.5 లక్షల మంది చిరు వ్యాపారులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటివరకు 9.05 లక్షల మందికి రూ.950 కోట్ల రుణాలను ప్రభుత్వం అందించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్రలో చిరు వ్యాపారుల కష్టాలను కళ్లార చూశానని సీఎం అన్నారు. చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు, హస్తకళా వ్యాపారులు, సంప్రదాయ చేతి వృత్తుల కళాకారులకు 'జగనన్న తోడు' పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. వడ్డీ వ్యాపారుల చెర నుంచి చిరు వ్యాపారులకు ఈ పథకం ద్వారా విముక్తి కలుగుతుందన్నారు.

"ప్రతి ఒక్కరికీ ఏటా రూ.10వేల వడ్డీలేని రుణం అందిస్తున్నాం. ఇప్పటివరకు 9.05 లక్షల మందికి రూ.905 కోట్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకు సకాలంలో చెల్లించిన 4.50 లక్షల మందికి రూ.16.36 కోట్ల వడ్డీ జమ చేస్తున్నాం. ఏడాదిలో రెండుసార్లు డిసెంబర్, జూన్‌లో 'జగనన్న తోడు' కార్యక్రమం నిర్వహిస్తాం. రుణాలు చెల్లించిన వారికి కొత్త లోన్లు ఇస్తాం. కొత్త రుణాలతో పాటు కట్టిన వడ్డీని వాపసు ఇస్తామని" సీఎం తెలిపారు.

## యాదాద్రి: అడుగడుగు.. అణువణువు

♦ ఆలయ పనుల పురోగతిని సీఎంకు వివరిస్తున్న స్తపతి ఆనంద్ సాయి
♦ యాదాద్రి ప్రధానాలయంతోపాటు పనులన్నీ పరిశీలించిన సీఎం
♦ 8 గంటలు కలియదిరిగిన కేసీఆర్
♦ స్వామివారి పాదాల చెంత ఆలయ ప్రారంభ ముహూర్త పత్రిక
♦ ఈఓకు స్వయంగా అందజేసిన సీఎం

యాదాద్రి: యాదగిరి క్షేత్రాన్ని పునఃప్రారంభించనున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ మంగళ వారం యాదాద్రిలో పర్యటించారు.సుమారు 8 గం టల పాటు ఆయన ప్రధానాలయంతో పాటు యాదాద్రిలో చేపట్టిన పనులను పరిశీలించి సూచ నలు చేశారు. పూర్తికావచ్చిన ఆలయ పునర్ని ర్మాణ పనులను, ప్రధానాలయం, గర్భగుడిని పరిశీలిం చారు. సీఎం కేసీఆర్ ఏరియల్ వ్యూ ద్వారా యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులతో పాటు, పరిసరాలన్నిం టినీ పరిశీలించారు.మధ్యాహ్నం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సీఎంకు పుష్పగుచ్ఛాలు అందజేయగా వేదపండితులు, అర్చకులు పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. బాలాలయంలో అర్చన అనంతరం సీఎంకు వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### సునీతమ్మా నీ జన్మ ధన్యమైంది

వీఐపీ ప్రవేశ ద్వారం నుంచి ప్రధాన దేవాలయానికి చేరుకున్న సీఎం.. పెంబర్తి కళాకారులు తీర్చిదిద్దిన ప్రధానాలయ ద్వారాలను పరిశీలించారు. ప్రాంగ ణంలోని ఆలయ ప్రాకారం వెంట ఉన్న శిల్పాల ప్రత్యేకతలను తన వెంట ఉన్న మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలకు వివరించారు. అడుగడుగునా వ్యూ పాయింట్ల వద్ద ఆగి, అక్కడి నుంచి కనిపించే అందమైన దృశ్యాలను పరిశీలించారు. గండి చెరువు, పుష్కరిణి, కల్యాణ కట్ట, దీక్షాపరుల మంటపం, సత్యనారాయణ వ్రత మంటపం



తది తర నిర్మాణాల విశేషాల గురించి అధికారులతో చర్చించారు. జలాశయాలను ప్రత్యేకంగా రూపొం దించిన తీరును సీఎం సహచర మంత్రులతో పంచుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని ఉద్దేశించి.. 'మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇంతటి ఉజ్వలమైన దేవాల యం నిర్మించడం వల్ల.. సునీతమ్మా నీ జన్మ ధన్యమైంది' అంటూ ప్రత్యేకంగా అభినందించారు.

### ఆలయ అర్చకులకు ఇళ్ల స్థలాలు

అర్చ కులకు, ఆలయ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటా యించాలని మంత్రి జగదీశ్ రెడ్డిని, కలెక్టర్ పమేలా సత్పతిని సీఎం ఆదేశించారు. 'మీకు పీఆర్సీ వస్తోందా ?' అని సీఎం కేసీఆర్ ఆలయ ఉద్యోగు లను అడిగి తెలుసుకున్నారు. రింగురోడ్డు నిర్మాణ సమయంలో వాణిజ్య స్థలాలు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ కల్యాణ కట్ట సమీపంలో వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉచితంగా షాపులు నిర్మించి ఇవ్వాలని సీఎం ఆదేశించారు.త్రిదండి చినజీయర్ స్వామి స్వదస్తూరితో రాసి ఇచ్చిన ఆలయ ప్రారంభం ముహూర్త పత్రికను స్వామివారి పాదాల చెంత ఉంచాలని కోరుతూ ఆలయ ఈఓ గీతకు సీఎం కేసీఆర్ అందించారు. యాదాద్రిలోని రామలింగేశ్వ రాలయంలో అభిషేక అర్చన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, వీవీఐపీ గెస్ట్‌హౌస్‌లో మంత్రులు, ఎమ్మె ల్యేలు, తదితరులతో కలిసి భోజనం చేశారు.

### కొండ కింద పనుల పరిశీలన

సాయంత్రం.. కొండ కింద పూర్తయిన లక్ష్మీ పుష్క రిణి, కల్యాణ కట్ట, టెంపుల్ రింగ్ రోడ్ వెంట తిరుగుతూ, గిరి ప్రదక్షిణ మెట్ల దారి, గోపురం దగ్గర నిర్మాణా లను పరిశీలించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ టెంపుల్ సిటీ నిర్మాణ పనులను పర్యవేక్షిం చారు. మొత్తంగా 250 ఎకరాల్లో విస్తరించి ఉండే ఈ టెంపుల్ సిటీలో 50 ఎకరాల్లో పచ్చదనం, మిగతా 200 ఎకరాల్లో 250 కాటేజీల నిర్మాణం చేపట్టబోతు న్నట్లు చెప్పారు. దాతల నుంచి విరాళాలు సేకరించిన ధనంతో వైటీడీఏ ఈ కాటేజీ లను నిర్మిస్తుందని తెలిపారు.

### మద్యపానం నిషేధం

యాదాద్రి పవిత్రతను కాపాడ టానికి అందరూ సహకరించా లని, టెంపుల్ సిటీ పరిధిలో మద్య పానం, ధూమపానం నిషేధాన్ని కఠినతరంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు.

**వీవీఐపీల కోసం ప్రెసిడెన్షియల్ సూట్‌లు**

యాదాద్రిలో ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉప రాష్ట్ర పతి, ముఖ్యమంత్రులు, గవర్నర్లు వంటి వీవీఐ పీలు బస చేయడానికి ప్రత్యేకంగా నిర్మించిన ప్రెసి డెన్షియల్ సూట్లను సీఎం పరిశీలించారు.

**హెలీపాడ్ వద్ద ఘన స్వాగతం**

అంతకుముందు మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, శాసన మండలి మాజీ చైర్మన్ గుత్తి సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగ వత్, యాదాద్రి ఆలయ ఈవో గీత, వైటీడీఏ చైర్మన్ కిషన్‌రావు, సీఎంవో అధికారి భూపాల్ రెడ్డి, దేవ దాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్ తదితరులు హెలీపాడ్ వద్ద సీఎం కేసీఆర్‌కు తులసి మొక్కలు అందించి స్వాగతం పలికారు. సీఎం వెంట మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సీఎం ప్రత్యేక అధికారి దేశపతి శ్రీనివాస్ ఉన్నారు. మంత్రి వర్గ సహ చరులు, ఎమ్మెల్యేలు, టీఆర్ఎస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు సీఎం తో ఆల్వార్ మంటపం కలియదిరుగుతూ, ఒక్కో శిల్పాన్ని సీఎం ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల పురోగతిని ఆలయ స్తపతి ఆనంద్ సాయి సీఎంకు వివరించారు.

- రాజధాని వార్తలు ప్రత్యేక ప్రతినిధి

## తీవ్రంగా ఖండిస్తున్నాం

♦ మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్నితిరుపతయ్య

**రాజధాని వార్తలు, మంగళగిరి:** ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీపై దాడులను ఖండిస్తున్నా మని సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి తిరుపతయ్య మంగళవారం సాయంత్రం ఓ ప్రకటనలో తెలిపారు రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ ఆఫీసులు, నేతల ఇళ్లపై వైసీపీ శ్రేణులు భౌతికంగా దాడులకు పాల్పడటాన్ని సిపిఐ మంగళగిరి నియోజకవర్గ సమితి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులు, నాయకుల ఇళ్లపై దాడులకు తెగబడటం దుష్ట సాంప్రదాయానికి నిదర్శనమని అన్నారు,రాడ్లు, కర్రలతో మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం, విశాఖలోని టిడిపి కార్యాలయంపై దాడికి పాల్పడటమే కాకుండా విజయవాడ, హిందూపురంలో టిడిపి నాయకుల ఇళ్ల పై దాడులకు పాల్పడటం దుర్మార్గమని అన్నారు,గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్ష పార్టీపై ఇటువంటి చర్యలకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు రాజకీయంగా ఉండాలేగాని వ్యక్తిగత దూషణలు, భౌతిక దాడులు సరికాదని అన్నారు, ప్రజాస్వామిక వ్యవస్థకు ఇటువంటి ఘటనలు పెను విఘాతం కలిగిస్తాయని అన్నారు పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించి శాంతి భద్రతలనుకాపాడాల్సిన తరుణమిది అని అన్నారు,ప్రజాతంత్ర వాదులంతా ఈ దాడులను ఖండించాలని కోరుతున్నామని అన్నారు.

టిడిపి ఆఫీసులపై, నాయకుల ఇళ్ల పై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు భవిష్యత్తులోఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నామని అన్నారు.

### దుగ్గిరాల మండలం టీడీపీ ఎంపీపీఅభ్యర్థులు

♦ అధికారయంత్రాంగాన్ని తనగుప్పిట్లో పెట్టుకొని ఎమ్మెల్యే ఆళ్ల ఆడిస్తున్నాడు.
♦ టీడీపీ ఎంపీపీ అభ్యర్థి షేక్ జబీన్ కు న్యాయస్థానాల్లో న్యాయం జరుగుతుందనే నమ్మకముంది.
♦ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుంటే, మంగళగిరి నియోజకవర్గంలో ఆర్కే రాజ్యాంగం అమలవుతోంది.
♦ ఆళ్ల రామకృష్ణారెడ్డి ముమ్మాటికీ ముస్లింల ద్రోహి.
♦ షేక్ జబీన్ కుటుంబంలో అందరికీ బీసీ (ఈ)కులధృవీకరణ పత్రాలుంటే, ఆమెఒక్కరే బీసీకాకుండా పోతారా?
♦ దుగ్గిరాల మండలు ప్రజలు వైసీపీని ఛీత్కరించి, నైతికంగా, రాజ్యాంగపరంగా, చట్టపరంగా టీడీపీనిఎన్నుకున్నారు.

♦ ఎమ్మెల్యే ఆర్కే తనతప్పు తెలుసుకొని ప్రజలిచ్చిన తీర్పుని గౌరవిస్తే, ఆయనకే మంచిది.
♦ ఎమ్మెల్యే ఆర్కే ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ముస్లిం మైనార్టీ బిసి మహిళ షేక్ జబీన్ దుగ్గిరాల ఎంపిపి అయి తీరుతుంది.
♦ దుగ్గిరాల ఎంపిపి విషయంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలి.

### ఆర్కే ప్రజా తీర్పును గౌరవించాలి

♦ టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు
♦ ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యే వ్యవహరించటం శోచనీయం.
♦ మంగళగిరి నియోజకవర్గంలో రాక రాక ముస్లింలకు రాజకీయంగా కీలకమైన దుగ్గిరాల మండల పరిషత్ అధ్యక్షురాలుగా అవకాశం వస్తే, అన్ని అర్హతలు ఉండి ముస్లిం మహిళ ను ఎంపిపి కాకుండా అడ్డుకోవటం దుర్మార్గం.
♦ ఎమ్మెల్యే ఆర్కే ఎన్ని కుతంత్రాలు చేసిన షేక్ జబీన్ దుగ్గిరాల ఎంపిపి అయి తీరుతుంది.
♦ నీతి, నిజాయితీ , ధర్మం, న్యాయం అంటూ చెప్పుకోవటం కాదు ... అమలు పరచాలి..
♦ నియోజకవర్గ ప్రజలను ఆర్కే ఎంతో కాలం మభ్య పెట్టాలేరు.
♦ 4 రూపాయలకు భోజనం, 10 రూపాయలకు 5 రకాల కూరగాయలు పంపిణీ కమల్ హసన్ పథకం మళ్లీ ఎన్నికల వేళ గుర్తుకు వస్తుంది.
♦ మంగళగిరి నియోజకవర్గ ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారు.
♦ అధిపత్య, నియంతృత్వ పోకడాలు, నటన, మభ్యపెట్టడం, మోసం ఎక్కువ కాలం చెల్లుబాటు కావు.

### నవంబర్ నుంచి పోలవరం నిధుల కోసం సి.పి.ఐ పోరాట కార్యాచరణ

♦ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమర శంఖారావం
♦ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ
♦ రాజమహేంద్ర వరం లో సీపీఐ జిల్లా శాఖ కార్యదర్శుల వర్క్ షాప్

**రాజధాని వార్తలు,** రాజమహేంద్రవరం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా సీపీఐ సమర శంఖారావం పూరిస్తూ... రానున్న ఉద్యమాలకు సీపీఐ శ్రేణులు సన్నద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పిలుపు నిచ్చారు. స్థానిక ఆనం రోటరీ హాలులో మంగళవారం సీపీఐ శాఖ కార్యదర్శుల వర్క్ షాప్ నల్లా రామారావు, తోకల ప్రసాద్, రవి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలపై ఏడాది కాలంగా ఉద్యమాలు చేస్తున్న రైతులపై కనికరం చూపించాల్సింది పోయి.. కేంద్రమంత్రి తనయుడు కారుతో తొక్కించి పలువురి రైతుల మరణానికి కారకులైనా ఆ మంత్రి కొనసాగడం అర్థ రహితం అన్నారు. నిత్యావసర వస్తువులతో పాటు గ్యాస్, పెట్రోల్,డీజిల్,ఆకాశాన్నంటుతున్నా సామాన్యుడి గోడు ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. సి.ఎం. జగన్ అప్పులతో రాష్ట్రాన్ని దివాళా తీయించారని...ఉండవల్లి బయటపెట్టిన అప్పుల లెక్కలపై ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఉండవల్లి వాస్తవం చెప్పారని ప్రజలు బావిస్తున్నారని,

రాష్ట్ర అప్పులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబును ఏపీ లోని అప్పుల భారంపై నిలదీసిన బుగ్గన రాజేంద్ర ప్రసాద్ ఢిల్లీలో వారంలో నాలుగు రోజులు గడుపుతూ అప్పులు తేవడం కోసం తాపత్రయ పడడాన్ని ఎలా పరిగణించాలి? అని అన్నారు. నవంబర్ నుంచి పోలవరం నిధుల కోసం సి.పి.ఐ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు, విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ లు ఇవ్వలేక పోవడం విచార కరమన్నారు. కరెంటు, ఆస్తి పన్ను పెంపు, చెత్తపై పన్ను లు పెంచి ప్రజలపై భారం మోపుతోందని అన్నారు..మోడీ , అమిత్ షా ల చేతిలో రాష్ట్ర పాలకులు కీలుబొమ్మలుగా మారారని, రాష్ట్రంలోని పోర్ట్ లను అదానీ చేతిలో పెట్టి.. ఆంధ్ర ప్రదేశ్ ను అదాని ప్రదేశ్గా మార్చేశారని దుయ్యబట్టారు. పోలవరం కు రావాల్సిన నిధులు రప్పించడంలో సీఎం వైఫల్యం కారణంగా రాష్ట్రానికి అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు శాఖల నిర్మాణ నివేదికను విడుదల చేశారు. జిల్లాలో పార్టీ నిర్మాణం, కార్య కలాపాలు గురించి వివరించారు.

రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ. అన్నవరం, కూండ్రపు రాంబాబు, చెల్లుబోయిన కేశవ శెట్టి, దేవ రాజేంద్ర ప్రసాద్, కె. సత్తిబాబు, జుత్తిక కుమార్, నల్లా భ్రమరాంబ, వంగమూడి కొండల రావు, పి. సత్యనారాయణ, శీలం వెంకటేష్, మహంతి లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి బృందం గేయాలతో అందరినీ అలరించారు.

Reachout to Over 2 Lakh readers via Rajadhani Vartalu, Ph: 9440662699 rajadhanivartalu@gmail.com , www.rajadhanivartalu.com

COVID HELP LINE 104

## సంపద వికేంద్రీకరణతోనే పేదరిక నిర్మూలన



♦ అక్టోబర్ 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలనా దినోత్సవం...

♦ ఈ రోజుల్లో కూడా ఆకలి కేకలు వినిపించడంకంటే విషాదం ఏముంటుంది?.

కోవిడ్ 19 యావత్ భూప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఆర్థికంగా, సామాజికంగా, ఆరోగ్యపరంగా అన్నివిధాలా విధ్వంసం సృష్టించింది. ఉన్నవారు, లేనివారు అందరూ కుదేలయ్యారు. సంపన్నులు ఆర్థిక పరంగా తట్టుకోగలిగినా, పేదలు మాత్రం మరింత దుర్భర దారిద్ర్యంలోకి నెట్టబడ్డారు. తిండికీ, బట్టకూ, ఆవాసానికీ అల్లాడిపోయారు. నిజానికి పేదరికం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. కానీ ఇది దీర్ఘకాల సామాజిక సమస్యగా పరిణమించింది. ఎవరైతే సమాజంలో తినడానికి తిండి, నివసించడానికి ఇల్లు, ఒంటిని కప్పుకోడానికి దుస్తులు పొందలేని పరిస్థితిని ఎదుర్కొంటారో వారిని పేదలని, ఆ స్థితిని అనుభవించడాన్ని పేదరికమని అంటారు.

పేదరికం అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన అని సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే. జీ. బాలకృష్ణన్ గతంలో చెప్పిన మాట. ప్రభుత్వాలు అమలు పరుస్తున్న వివిధ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు చేరితే బహుశా ఈ జాడ్యం చాలావరకు సమసి పొయ్యేది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలయినా, ఇంకా మనం పేదరికం గురించి మాట్లాడుకునే స్థితిలోనేఉన్నాం. నిజానికి ఈ ఏడున్నర దశాబ్దుల కాలంలో దేశం అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించింది. ముఖ్యంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మనదేశప్రగతి అంబరాన్ని తాకుతోంది. ఇదిచాలా సంతోషమే అయినప్పటికీ, వాస్తవాభివృద్ధికి ఇదొక్కటే కొలబద్దకాదు. ఆకలి తీర్చలేకపోతున్నటెక్నాలజీకి అర్థమేలేదు. జానెడు పొట్ట నింపుకునేందుకు మనిషి పడరాని పాట్లు పడుతున్నాడు. అంతరిక్షంలోకి దూసుకుపోతున్న

ప్రపంచ వ్యాప్తంగా 53 దేశాల్లోని 11. 3 కోట్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తూకనీసం ఒక్కపూట కూడా కడుపు నింపుకోలేని దుస్థితిలో ఉన్నారని స్వయంగా ఐక్యరాజ్య సమితి అధికారిక ప్రకటనవెల్లడించింది. ప్రజలందరికీ ఎలాంటి వివక్ష, పక్షపాతం లేకుండా సమాన హక్కులు, సమాన అవకాశాలు లభ్యం కావాలి. ఏ దేశ స్వాతంత్ర్య, అభివృద్ధిఫలాలైనా ప్రాధమికంగా అన్నివర్గాల, ప్రజలకు సమానంగా, నిష్పక్షపాతంగా, న్యాయంగా అందాలి. అప్పుడే అభివృద్ధికి ఒక అర్థమనేది ఉంటుంది. భిన్నవర్గ, సముదాయాల ప్రజలందరికీ మనదేశంలో సమాన ఫలాలు అందుతున్నాయా అన్నది కోటి డాలర్లప్రశ్న. నిజంగానే ప్రజలకు మౌలిక సదుపాయాలు లభిస్తున్నట్లయితే ఈనాడుమనం ఇలా చర్చించుకోవాల్సిన పరిస్థితి ఉండేదికాదు.

స్వాతంత్ర్యానంతర కాలం నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె సీమల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, తాగునీరు, సాగునీరు, రోడ్లు, డ్రైనేజీ లాంటి మౌలిక సదుపాయాలతో పాటు, ఉపాధి కల్పనకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెబుతున్నాయి. అయినా ప్రజల జీవన స్థితిగతుల్లో చెప్పుకోదగినమార్పులు చోటు చేసుకోలేదు. ఆధునిక సాంకేతిక విప్లవం పల్లె సీమల అభివృద్ధికి ఎంతోకొంత దోహద పడుతున్నప్పటికీ తగినంతగా ఫలితాలను అందించలేక పోతోంది. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు అనేక పథకాలు, ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పేర కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నప్పటికీ వ్యవస్థలో వేళ్లూనుకుపోయిన అవినీతి కారణంగా ఆశించిన ఫలితం కనబడడంలేదు. ఇప్పటికీ కనీస, మౌలిక సదుపాయాలు లేని పల్లెలు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి.

ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికల్లా పేదరికాన్ని నిర్మూలించాలన్న అంశం కూడా ఒకటి. కానీ, ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని స్వయంగా ఐ. రా. స నివేదికే వెల్లడించింది. ఈ దరిద్రాన్ని నిర్మూలించాలంటే విభిన్నవ్యూహాలతో ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరముంది. అభివృద్ధిని పరుగులు పెట్టించటంతో పాటు దాన్ని అన్ని ప్రాంతాలకూ సమానంగా విస్తరించటంపైనా దృష్టిసారించాలి. దీనికోసం మొట్టమొదట చేయవలసింది అవినీతి నిర్మూలన. అవినీతి నిర్మూలించబడనంతకాలం పేదరిక నిర్మూలన సాధ్యంకాదు. కేవలం అభివృద్ధిజపంతో పేదరికాన్ని అంతం చేయగలమనుకోవటం అత్యాశే కాగలదు. భారత్ వంటి దేశాల్లో వ్యవసాయానికి తగిన ప్రాధాన్యమివ్వటం తప్పనిసరి. మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో సాధికారత కల్పించటం ముఖ్యం. శ్రమ సాంద్ర ఉత్పాదక రంగాన్ని ప్రోత్సహించడం దారిద్ర్య నిర్మూలన దిశగా గొప్ప ముందడుగు కావచ్చు. నైపుణ్యాల కల్పన, యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించటంపై ప్రభుత్వాలు దృష్టిసారించాలి. అందరికీ సమాన అవకాశాలు అందుబాటులో ఉండే వాతావరణం సృష్టించాలి. కనీసం అందరికీ సమానంగా విద్య, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండే పరిస్థితులు మెరుగు పరచాలి. అన్నిటికీ మించి సంపదను కొంతమంది గుప్పెట నుండి బయట పడేసేవిప్లవాత్మక కార్యాచరణ రూపొందించాలి. సంపద వికేంద్రీకరణ జరగక పోతే, అది 'కొంతమంది' గుప్పెట్లోనే బందీగా ఉంటే ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదలు మరింత పేదలుగా రూపాంతరం చెందుతారే తప్ప పేదరిక నిర్మూలన జరగదు. మానవ మస్తిష్కాల్లో పరివర్తనా బీజం నాటుకోనంతకాలం మనం ఎన్ని పేదరిక నిర్మూలనా దినోత్సవాలు జరుపుకున్నా ఫలితం దక్కదు. దానికోసం నిర్ణీత సంపద కలిగిన ప్రతి ఒక్కరూ, తమ సంపదలోని కొంతభాగాన్ని స్వచ్ఛందంగా వదులుకోవలసి ఉంటుంది. అప్పుడు మాత్రమే పేదరికం అంతమై మానవ సమాజం సుభిక్షంగా వర్ధిల్లుతుంది. ఆశుభదినం కోసం మనమంతా ఎదురుచూద్దాం. సర్వేజనా ఆర్థిక ప్రాప్తిరస్తు.



- యండి.ఉస్మాన్ ఖాన్, సీనియర్ జర్నలిస్టు

## ప్రతి ఇంటికీ మటన్, మద్యం...

◆ కేసీఆర్ దుష్ట రాజకీయాన్ని బొంద పెట్టాలి -ఈటల రాజేందర్



ఇల్లందకుంట (హుజూరాబాద్): 'ఓట్ల కోసం ఇంటింటికీ మటన్, మద్యం పంపించే దౌర్భాగ్యం ఎక్కడా చూడలేదు. డబ్బులతో రాజకీయాలను శాసించాలనుకునే కేసీఆర్ దుష్ట రాజకీయాలను బొంద పెట్టాలి' అని మాజీ మంత్రి, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. జమ్మికుంటలోని బీజేపీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆటో సంఘం నాయకులతో మాట్లాడారు.

**'నన్ను కాపాడండి..** మిమ్మల్ని గుండెలో పెట్టుకొని కాపాడుకుంటా. ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తా' అని భరోసా ఇచ్చారు. కేసీఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రం అరిగోస పడుతోందని అన్నారు. 'యావత్తు భారతదేశ చరిత్రలోనే ఒక నియోజకవర్గానికి రూ. వెయ్యి కోట్లకు పైగా ఖర్చు చేసే స్థాయి ఉంటుందా.. ప్రజల గొంతుకగా ప్రశ్నించే నన్ను రాజకీయంగా ఖతం చేయడానికే కుట్రలు పన్ని వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు' అని ఈటల ఆరోపించారు.

◆ ఇది అప్పులకుప్ప ప్రభుత్వం- ఈటల



కమలాపూర్: కేసీఆర్ అహంకారాన్ని, డబ్బు సంచులని లిక్కర్ సీసాలని, పోలీస్ దుర్మార్గాలని ఈనెల 30న బొందపెట్టాలని మాజీ మంత్రి, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు, కొత్తపల్లి, కన్నూరు, శంభునిపల్లి, కానిపర్తి, దేశరాజుపల్లి, ఉప్పల్ గ్రామాల్లో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు డబ్బులిస్తే కాంట్రాక్టర్లు డబుల్ బెడ్రూంలు, బ్రిడ్జీలు కట్టరా.. రోడ్లు వేయరా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోయిందని, ఇది అప్పుల కుప్ప ప్రభుత్వమని భయపడే కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని విమర్శించారు.

ప్రజలను గోల్‌మాల్ చేయాలని చూస్తున్న మిమ్మల్ని ఈ నెల 30న ప్రజలే గోల్‌మాల్ చేస్తారని, 30వ తేదీన ఒక్క గుద్దు గుద్దితే దిమ్మ తిరిగి, ఇంకోసారి హుజూరాబాద్ జోలికి రారని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావును ఉద్దేశించి మాట్లాడుతూ, కేసీఆర్ నిన్నూ నన్నూ అవమానించింది నిజం కాదా? కన్నీళ్లతో మన పరుపులు తడిసిపోతే నీ భార్య నా భార్య చూసింది నిజం కాదా? ఇవాళ నీ పదవికోసం కేసీఆర్ కత్తి ఇస్తే నన్ను పొడవాలని చూస్తున్నావని ఈటల ఆరోపించారు. 'ఆస్తులు పోగేసుకున్నది మీరు, పోగొట్టుకున్నది నేను. 18 ఏళ్లు ఉద్యమ బిడ్డగా, తెలంగాణ గర్వంచేలా బతికిన. హుజూరాబాద్‌లో మీ అబద్ధాలను చూసి తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకుంటోంది' అని వ్యాఖ్యానించారు. దమ్ముంటే ఆస్తులు, ఆరోపణలపై అంబేడ్కర్ చౌరస్తాలో బహిరంగ చర్చకు రావాలని కేసీఆర్, హరీశ్‌రావులను ఈటల సవాల్ చేశారు.

◆ఎన్ని కుట్రలు చేసినా భయపడను, పోతిరెడ్డిపేటలో మాట్లాడుతున్న - ఈటల



హుజూరాబాద్: 'ఏకు మేకయ్యానని నన్ను ఖతం చేయాలని కుట్ర పన్నారు, ఎన్నికుట్రలు పన్నినా భయపడేదిలేద'ని మాజీమంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌లో పథకం రచిస్తే హరీశ్‌రావు హుజూరాబాద్‌లో అమలు చేస్తు న్నారని ఆరోపించారు. ఆదివారం హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట, వెంకట్రావ్‌పల్లి, బోర్నపల్లి, కొత్తపల్లి, ఇప్పల్‌నర్సింగాపూర్, దమ్మక్కపేట ల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కేసీఆర్ తనను ఓడించాలన్న ఆత్రుతలో కొంచెమైనా రైతుల కష్టాలపై పెడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మాటల్లో రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూ.. చేతలో రైతు వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో వరి ధాన్యం కొన బోమని సీఎం కేసీఆర్ అంటే తానే కొనాలని చెప్పినట్లు గుర్తుచేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్తున్న కేసీఆర్ మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ ని ఎందుకు విడుదల చేయడం లేదన్నారు.

◆ పచ్చని సంసారంలో కేసీఆర్ నిప్పు పెట్టారు , 2023లో టీఆర్ఎస్ కథ కంచికే: ఈటల



వీణవంక: 'పచ్చని సంసారంలో కేసీఆర్ నిప్పు పెట్టారు. మానవ సంబంధాలకు మచ్చ తెచ్చిన వ్యక్తికి ఓట్లు ఎలా పడతాయి'అని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. 'కేసీఆర్ బొమ్మతో గెలుస్తామని అనుకుంటున్నారు. ఆ బొమ్మకు ఓటు పడదు. కేసీఆర్ ఆటలు ఇక సాగవు'అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం వీణవంక మండలంలోని గంగారం, ఎలబాక, చల్లూరు, మామిడాలపల్లి, ఇప్పలపల్లిలో మాజీ ఎంపీలు జితేందర్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలసి ఈటల ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

'కేసీఆర్, నీది నిజాం సర్కార్ కాదు. ఇది నీ జాగీరు కాదు. 2023లో టీఆర్ఎస్ పార్టీ కథ కంచికే'అని పేర్కొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేకు టికెట్ ఇప్పించిన వ్యక్తి రాజేందర్, ఆయనను గెలిపించేందుకు ప్రచారానికి కూడా వెళ్లాను, ఇప్పుడు ఆయన కూడా వచ్చి నాకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నర'ని దాసరి మనోహర్‌రెడ్డిని ఉద్దేశించి ఈటల విమర్శించారు. బిడ్డా.. పెద్దపల్లికి వస్తా కాసుకో.. అని హెచ్చరించారు.

# హుజూరాబాద్ లో ఢీ అంటే ఢీ

ప్రధాన పార్టీల అభ్యర్థులు - అక్టోబర్ 30 న ఉప ఎన్నిక

తెరాస: జెల్లు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్: బలమూరి వెంకట్ నర్సింగ్ రావు బీజేపీ: ఈటెల రాజేందర్



◆ ఈటల.. జానారెడ్డి కంటే పెద్ద నాయకుడా?

హైదరాబాద్: హుజూరాబాద్‌లో జరగబోయే ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ వంద శాతం గెలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. హుజూరాబాద్‌లో తమదే విజయమని స్పష్టం చేసిన కేటీఆర్.. అసలు అక్కడ కాంగ్రెస్ ఎక్కడుందని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. హుజూరాబాద్ సీటును వంద శాతం గెలుస్తామనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చిలక జోస్యం చెబుతున్నాడని విమర్శించారు. అసలు హుజూరాబాద్ బరిలో కాంగ్రెస్ ఉన్నట్లే కనబడటం లేదన్న కేటీఆర్.. బీజేపీ, కాంగ్రెస్‌లు కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. ఇక ఈటల రాజేందర్ గురించి మాట్లాడిన కేటీఆర్.. 'ఈటల రాజేందర్.. జానారెడ్డి కంటే పెద్దనాయకుడా?, ఈటెల రాజేందర్‌కు టీఆర్ఎస్ అన్యాయం చేసిందా?, టీఆర్ఎస్‌లో ఉన్నప్పటి నుంచి ఈటల పదవిలోనే ఉన్నారు కదా.. మరి ఎక్కడ అన్యాయం చేసింది. హుజూరాబాద్‌లో ఈటలకు ఓటేస్తే గ్యాస్ ధర తగ్గిస్తారా?, ఈటల రాజీనామా చేస్తే



దళితబంధు రాలేదు.. ఈటల క్యాబినెట్‌లో ఉన్నప్పుడే దళిత బంధుకు శ్రీకారం చుట్టాం' అని తెలిపారు.

◆ పోరు పార్టీల మధ్యే.. మద్యం విషయంలో కాదు

కరీంనగర్: ఏ ఎండకు ఆ గొడుగు చందంగా రాజకీయ నాయకులు పార్టీల గోడలు దూకడం తెలిసిందే. ప్రస్తుత హుజూరాబాద్ ఉపఎన్నిక సందర్భంగా ఆయా పార్టీలు ఓ అడుగు ముందుకేసి, జనాలనూ మార్చేస్తున్నాయి. అభ్యర్థుల ముందు ఆ సమయానికి కండువా కప్పుకుంటే చాలంటున్నారు నేతలు. ఫొటోలు క్లిక్‌మనిపిస్తూ ఆ జనసమూహాన్ని తమ సైన్యంగా చూపించుకునేందుకు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఇది సామాన్యులకూ లాభదాయకంగా మారింది.

ఆ రోజుకు బీరు, బిర్యానీతోపాటు రూ.500 ఇస్తున్నారు. తమ అధినేతల వద్ద మార్కులు కొట్టేసేందుకు కొందరు గల్లీ నాయకులు పక్క వీధిలోని అపరిచితుల్నీ పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పిస్తున్నారు. తామే ఎక్కువ మందిని పార్టీలో చేర్పించామని గొప్పల డప్పులు కొట్టుకుంటున్నారు. ఈ క్రమంలో ఇవాళ ఒకరిచేత కండువా కప్పించుకున్న గల్లీ కార్యకర్తలు మరుసటిరోజు మరో పార్టీ కండువా కప్పుకుంటే ఎంతిస్తావ్ అని బేరాలాడుతున్నారు. ఇదో ఎన్నికల చిత్రం!

◆ గరిటె తిప్పేటోళ్లు కావాలండోయ్

కరీంనగర్ అర్బన్: హుజూరాబాద్ ఉప ఎన్నిక పుణ్యమాని వంట తయారీదారులకు డిమాండ్ పెరిగింది. ప్రచారపర్వంలో భాగంగా సమావేశాలకు హాజరయ్యే వారికి అభ్యర్థులు ఉదయం అల్పాహారంతోపాటు రెండుపూటలా భోజనం ఏర్పాటు చేయిస్తున్నారు. దీంతో గరిటె తిప్పేటోళ్లకు భలే గిరాకీ లభిస్తోంది. అభ్యర్థులు వంటవారిని ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు తమ వద్దే పనిచేసేలా ఒప్పందం చేసుకుంటున్నారు. ఏదేమైనా ఉపఎన్నిక పాక ప్రావీణ్యులకూ కలిసొచ్చిందని చెప్పవచ్చు.

◆ అంతటా ఒకే బ్రాండ్ మద్యం

కరీంనగర్‌టౌన్: హుజూరాబాద్ ఉప ఎన్నికను ప్రధాన పార్టీలు సవాలుగా తీసుకొని, గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఓటర్లను మభ్యపెట్టేందుకు మద్యం, మాంసం, డబ్బును ఎరచూపి ఓట్లు వేయించుకోవాలని ఆరాటపడుతున్నాయి. ఇందుకోసం గ్రామగ్రామాన తమ అనుచరగణాన్ని దింపి, పోలీసుల కంటపడకుండా ఇంటింటి పంపిణీకి శ్రీకారం చుట్టాయి. అయితే ప్రజలు మాత్రం పార్టీలు పంచే మందుపై ఆసక్తి చూపడం లేదు. గత కొద్ది రోజులుగా అందరూ ఒకే బ్రాండ్ మందు బాటిళ్లను ఇస్తుండటమే ఇందుకు కారణమని తెలిసింది. ఇదెలా సాధ్యమని ఆరా తీస్తే కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల ఓ ప్రధాన పార్టీకి చెందిన నాయకుడు టికెట్ ఆశించి, భంగపడినట్లు సమాచారం. సదరు నాయకుడు గతంలోనూ హుజూరాబాద్ టికెట్ ఆశించినట్లు తెలిసింది.

ఆయనను శాంతింపజేసేందుకు సదరు పార్టీకి చెందిన ఓ ముఖ్యనేత ఏకంగా విస్కీ డీలర్‌షిప్ దక్కేలా కృషి చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఆ నాయకుడు తమ పార్టీతోపాటు ఇతర పార్టీలకు కూడా ఒకే బ్రాండ్‌కు చెందిన మందు బాటిళ్లు సరఫరా చేస్తున్నట్లు పలువురు అనుకుంటున్నారు. ఇతర బ్రాండ్లు తెచ్చే ప్రయత్నం చేసినా పోలీసులకు దొరికే ఛాన్స్ ఉండటంతో అన్ని పార్టీల నేతలు తప్పనిసరి పరిస్థితుల్లో అదే బ్రాండ్ మందు పంపిణీ చేయక తప్పడం లేదని సమాచారం. మొత్తమ్మీద హుజూరాబాద్ పోరులో పార్టీల మధ్య తేడాలున్నా మద్యం విషయంలో మాత్రం అందరూ ఒకే బ్రాండ్‌ను నమ్ముకుంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

◆ రిటైర్డ్ పోలీసులు పాలిటిక్స్‌లోకి..

కరీంనగర్‌టౌన్: ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు సేవ చేసే అవకాశం పోలీసులకు, పొలిటీషియన్లకు మాత్రమే దక్కుతుంది. అయితే రాజకీయ నాయకులు జీవితకాలం తమ సేవలను కొనసాగిస్తే, పోలీసులు మాత్రం ఉద్యోగ విరమణ పొందేవరకు మాత్రమే సేవలందించగలుగుతారు. ఆ తర్వాత ప్రజాక్షేత్రంలో ప్రత్యక్షంగా ఉండాలంటే పొలిటీషియన్‌గా మారడం ఒక్కటే మార్గంగా ఎంచుకుంటున్నారు. పూర్తిగా భిన్న ధృవాలుగా ఉండే ఈ రెండు వర్గాలు పోలీసుల రిటైర్‌మెంట్ తర్వాత ఒక్కటవుతున్నాయి.

ఈ క్రమంలో హుజూరాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా ఎన్నో సిత్రాలు చోటుచేసుకుంటున్నారు. మాజీ పోలీసు అధికారి దాసరి భూమయ్య గత నెలలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. అదే బాటలో వరంగల్‌కు చెందిన రిటైర్డ్ ఎస్పై ఉపేందర్‌రావు సోమవారం కిట్స్ కళాశాలలో టీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. గతంలో చాలా మంది పోలీసు అధికారులు పొలిటీషియన్లుగా మారి, ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి పదవుల్లో కొనసాగిన సందర్భాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే మరికొంత మంది రిటైర్డ్ పోలీసులు కూడా పొలిటికల్ కేరీర్‌ను ఎంచుకునేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం.

◆ హుజూరాబాద్‌లో దళితబంధుకు బ్రేక్, ఉప ఎన్నిక పూర్తయ్యే వరకు అమలు వాయిదా: ఈసీ

హైదరాబాద్: హుజూరాబాద్ శాసనసభ స్థానానికి ఉప ఎన్నిక ముగిసే వరకు నియోజకవర్గ పరిధిలో దళితబంధు పథకం అమలును వాయిదా వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. పథకం కింద అన్ని దశలలోని నగదు బదిలీ ప్రక్రియను నిలుపుదల చేయాలని కోరింది. ఈ విషయంలో తీసుకున్న చర్యలను మంగళవారం మధ్యాహ్నం 2 గంటలోగా తమకు నివేదించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) శశాంక్ గోయల్‌ను ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఎన్ని కల సంఘం ముఖ్యకార్యదర్శి అవినాశ్‌కుమార్ సోమవారం సీఈఓకు లేఖ రాశారు. దళితబంధు పథకంపై ఈ నెల 8న సీఈఓ పంపిన లేఖ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తాజా లేఖలో పేర్కొన్నారు. ఈసీఐ నుంచి వచ్చిన ఆదేశాల అమలుకు చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్టు సీఈఓ శశాంక్ గోయల్ 'సాక్షి'కి తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని నాలుగు మండలాలు, వాసాలమర్రి గ్రామంలో దళితబంధు పైలట్ ప్రాజెక్టును ప్రభుత్వం అమలు చేస్తున్న విషయం తెలిసిందే.

◆ దళితబంధుకు రూ.250 కోట్లు విడుదల

ఇదిలా ఉంటే... రాష్ట్రంలోని 4 మండలాల్లో దళితబంధు పైలట్ ప్రాజెక్టు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారమే రూ.250 కోట్లను మంజూరు చేసింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఈ నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలానికి రూ.100 కోట్లు, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిర్మలగిరి మండలం, నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కల్వకుర్తి నియోజకవర్గంలోని చారగొండ మండలం, కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలానికి చెరో రూ.50 కోట్లను విడుదల చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

◆ కేసీఆర్, హరీష్.. దమ్ముంటే నాపై పోటీ చేసి గెలవండి: ఈటల



కరీంనగర్ : హుజురాబాద్‌లో తన విజయాన్ని ఎవరూ ఆపలేరని మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. 'నేను దిక్కులేని వాడ్ని కాదు.. హుజురాబాద్ ప్రజల హృదయాల్లో ఉన్న బిడ్డను. నేను వాళ్ల గుండెల్లో ఉన్నా. నన్ను ఓడించేందుకు రూ.5 వేల కోట్లైనా ఖర్చు పెడతారట. రేపు ఎన్నికల్లో చూసుకుందాం. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుకు సవాల్. దమ్ముంటే నాపై పోటీ చేసి గెలవండి" అని టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఈటల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

- రాజధాని వార్తలు ప్రత్యేక ప్రతినిధి


# RAJADHANI CLASSFIED Ad. Call

## 9440662699 rajadhanivartalu.com

### EDUCATION

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
- విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
- SRM University AP, Neerukonda, 0863-2429299
- Kallam Engineering College, Guntur 0863-2119726

### VENDORS

- YSR Bahujana Sankchema Sangham, 6305479394
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
- Ravikant , IT consulting 9908188454
- Divya Wedding Cards Vijayawada, 0866-2479651
- Films-direction Firoz, 9246400125
- Video Shooting Hareesh, 9666643567
- NRI Insurence needs call Naveen at 6305479394
- Galisa S Real Estate Amaravati, 7288851163
- Madhu Graphics Designer Hyderabad 6303728907
- Ecommerce Consulting call Naveen, 9008640610

### HOSPITALS

- Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యం.ఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
- Sastry Balm Ayur-Mangalagiri 7999959999
- Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
- A.Yesubabu Newcity Limb Ctr, Guntur 9951066705

### INSTITUTIONS

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- APSSDC Helpline Tadepalli 8004252422
- ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
- APNRT Helpline,Tadepalli 0863-2340678
- USA Smartdeals Gloves,masks, 2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
- Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

### CHARITABLE

- Immanuel Church, Inavolu 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- Santiduta ministries Mangalagiri, 9110521321
- Gnanandam,Inavolu Church, 8790878542
- SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
- Design-Efliers & Letters Call Ram 9182147451

### పెళ్లి పందిరి

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్ అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

**NANI SWEETS**
MANGALAGIRI
8374220220
9989229799

**AYYOOB BIRYANI HOUSE, Ibrahimpatnam 9502727306**


## ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టడం లేదా? చెర్రీ, తేనె, అరటి, వేడిపాలు.. ఇవి తిన్నారంటే..!




ప్రస్తుత జీవన శైలి వల్ల చివరికి నిద్ర కూడా కరువైపోతుంది. ఉరుకుల పరుగుల పనులు, ఎలక్ట్రిక్ గాడ్జెట్స్ వినియోగం, మితిమీరిన ఒత్తిడి.. కారణమేదైనా ఎంతో మంది నిద్రలేమితో సతమతమౌతున్నారు. కేవలం శరీరానికి విశ్రాంతి ఇవ్వడానికి మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యానికి కూడా తగినంత నిద్ర అవసరం అంటున్నారు నిపుణులు. చర్మం ముడతలు పడటం, జుట్టు రాలిపోవడం ఇవన్నీ నిద్రలేమితో సంభవించేవే. సరైన నిద్ర లేకపోతే ఆరోగ్యంపై కూడా అనేక దుష్ప్రభావాలు పడే అవకాశం ఉంది. మరి ఎలా ? ఎంత ప్రయత్నించినా నిద్రపట్టట్లేదని వాపోతున్నారా? రాత్రి పడుకునే ముందు ఈ ఆహారాలు తీసుకుంటే వెంటనే నిద్రపోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

### వేడి పాలు



మన పేరెంట్స్ నిద్రపోతే ముందు గ్లాస్ వేడిపాలు తాగడానికి ఇస్తారు. ఎందుకో తెలుసా? రోజు ముగింపు సమయంలో వేడిపాలు తాగితే వెంటనే నిద్ర పడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది మెదడులోని మెలటోనిన్, సెరటోనిన్ లను ప్రభావితం చేసి నిద్రవచ్చేలా ప్రేరేపిస్తుంది. సెరోటోనిన్ మానసిక స్థితిని స్థిరీకరించడానికి, క్రమబద్ధీకరించడానికి సహాయపడుతుంది.

### సీమ చేమంతి టీ

సీమ చేమంతి టీ నరాలపై ఎలా ఉపశమనం కలిగిస్తుంది, నిద్రను ప్రేరేపించడంలో ఎలా సహాయపడుతుందనే విషయాల గురించి కంప్లీట్ బుక్ ఆఫ్ ఆయుర్వేదిక్ హెూమ్ రెమెడీస్ వివరంగా తెలుపుతుంది. దీనిలో యాంటీఆక్సిడెంట్ నిండుగా ఉంటాయి. ముఖ్యంగా సీమ చేమంతి టీ ఆందోళనను తగ్గించి, ప్రశాంతమైన నిద్రపట్టేలా చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

### అరటి పండు

అరటిపండ్లలో సహజంగానే కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. ఇది నిద్ర మత్తును కలిగించడానికి సహాయపడుతుంది. అరటిలోని ప్రీబయోటిక్స్ నిద్ర వచ్చేలా చేస్తుందని కొలొరడో బౌల్డర్ యూనివర్సిటీ తాజా అధ్యయనాలు వెల్లడించాయి. అంతేకాకుండా పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు తోడ్పడుంది.

### చెర్రీ పండ్లు



పీనియల్ గ్రంథి మెలటోనిన్ అనే హార్మోన్ను విడుదల చేసేలా చెర్రీ పండ్లు ప్రేరేపిస్తాయి. ఈ హార్మోన్ మనసును ప్రశాతంగా ఉంచి నిద్ర వచ్చేలా చేస్తుంది. 'ది కంప్లీట్ బుక్ ఆఫ్ హెూమ్ రెమెడీస్' పుస్తకం ప్రకారం.. రోజుకు 10-12 చెర్రీ పండ్లు తింటే మానసిక అలసట, ఒత్తిడి దూరం చేసి హాయిగా నిద్రవచ్చేలా చేస్తుంది.

### తేనెజి



తేనెలోని సహజ చక్కెరలు శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను పెంచి, మెలటోనిన్, ట్రిప్టోఫాన్‌లు మెదడులో విడుదల్యేలా ప్రేరేపిస్తుంది. శరీరం విశ్రాంతి స్థితిలోకి వెళ్లడానికి సహాయపడుతుంది. తేనె సెరటోనిన్‌ను మెలటోనిన్‌గా మార్చి సుదీర్ఘ సమయం నిద్రపోయేలా చేస్తుందని శుభ్రా హాస్పిటల్‌కు చెందిన డా. మనోజ్ కె అహుజ సూచించారు.

## ఎసిడిటీ బాధలు వేధిస్తున్నాయా?

ఎసిడిటీ సమస్య ఈ రోజుల్లో సాధారణమైపోయింది. అందుకు ప్రస్తుత జీవనశైలి ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎసిడిటీ వల్ల తరచుగా గుండె, కడుపు, గొంతులో మంట వంటి సమస్యలు సంభవిస్తాయి. ఒక్కోసారి తీవ్ర అనారోగ్యానికి కారణమౌతుంది. సమయానికి తినడం, బాగా నమలడం, భోజనం తర్వాత కనీసం అరగంట పాటు నిటారుగా కూర్చోవడం వంటి చిన్నపాటి అలవాట్లు ఆచరించడం ద్వారా దీని నుంచి బయటపడవచ్చు. అలాగే వంటగదిలో దొరికే కొన్ని పదార్థాల ద్వారా ఎసిడిటీని నియంత్రించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

### వాము గింజలు



వాములో బయోకెమికల్ థైమోల్ అనే క్రియాశీలక పధార్థం గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గించి, మెరుగైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. స్పూన్ వాములో చిటికెడు ఉప్పు కలిపి తింటే తక్షణ ఉపశమనం ఉంటుంది. గ్లాస్ నీళ్లలో టీ స్పూన్ వాము కలిపి, ఒక గంట నినబెట్టి, రాత్రి నిద్రపోయే ముందు తాగినా ఫలితముంటుంది.

### సోంపు గింజలు



భోజనం తర్వాత చిటికెడు సోపు గింజలు తీసుకోవడం పూర్వకాలం నుంచే సంప్రదాయంగా ఉంది. ఇది నోటి దుర్వాసన పోగొట్టడమేకాకుండా, మెరుగైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. పిల్లల్లో తరచూ వచ్చే కడుపునొప్పి ఉపశమనానికి సోంపు, పటిక బెల్లం (రాక్ షుగర్) మిశ్రమం బాగా పనిచేస్తుంది. సోంపు గింజలతో చేసిన టీ కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

### పాలు, పెరుగు

పుల్లని త్రేన్పులకు చక్కటి విరుగుడు పాలు. గోరు వెచ్చని లేదా చల్లని పాలు ఎసిడిటీకి తక్షణ ఉపశమనాన్నిస్తాయి. పాలు సహజ యాంటాసిడ్‌లా పనిచేస్తుంది. పాలల్లో కాల్షియం లవణాలు అధికంగా ఉండటం వల్ల యాసిడ్‌ను వెంటనే తటస్థీకరిస్తుంది. ఎసిడిటీని నియంత్రించడానికి పెరుగు మరొక మార్గం. దీనిలో కాల్షియంతో పాటు, సహజమైన ప్రోబయోటిక్ పుష్కలంగా ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను అందిస్తుంది.

### తేనెజి

గ్లాస్ నీళ్లలో టీస్పూన్ తేనె కలిపి తాగినా ఎసిడిటీ నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమానికి కొంచెం నిమ్మరసం కలిపి తాగితే కడుపులో పుల్లని త్రేన్పులకు కారణయ్యే ఆమ్లాలను తలస్థీకరిస్తుంది.

### కొత్తమీర లేదా ధనియాలు



కొత్తమీర విత్తనాల (ధనియాలు) పొడి లేదా కొత్తిమీర ఆకులు ఏ విధంగా తీసుకున్నా ఎసిడిటీని తగ్గిస్తుంది. 10 మీ.లీ కొత్తిమీర రసాన్ని, నీళ్లలో కానీ మజ్జిగలోగానీ కలిపి తాగితే వెంటనే ఉపశమనం పొందవచ్చు. కొత్తిమీర ఆకులతో తయారుచేసిన టీ కూడా తాగవచ్చు. కడుపు ఉబ్బరాన్ని నివరించడమేకాకుండా వాంతులు, విరేచనాల నియంత్రణకు చక్కగా పనిచేస్తుంది.

### తాజా పండ్లు



సిట్రస్ పండ్లతో సహా అన్ని రకాల తాజా పండ్లు జీర్ణక్రియ మెరుగుపరచడమేకాకుండా, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఫైబర్‌ను కూడా అందిస్తాయి. రోజూ రెండు తాజా పండ్లను తీసుకోవడం వల్ల ఎసిడిటీని నియంత్రించవచ్చు.

vitap.ac.in
admission@vitap.ac.in
0863-2370444

# విద్య పర్యాటకం సాంస్కృతికం వ్యాపారం

srmap.edu.in
admissions@srmap.edu.in
800-599-2233

# వెలుతురు సూర్యుడు మహా ప్రవక్త ముహమ్మద్(స)

- **మీలాద్ ఉన్ నబి ప్రవక్త (స)జన్మదిన సందర్భంగా ప్రత్యేక వ్యాసం**

నేటికి పదిహేను వందల సంవత్సరాల క్రితం అరేబియా ప్రాంతం హింసకు,దౌర్జన్యాలకు,వ్యసనాలకు, మూఢాచారాలు,మూఢనమ్మకాలకు ఆలవాలమై ఉండేది.ఎటుచూసినా అరేబియా ధనిక భూస్వాముల పీడన,అణచివేతల బారిన పడ్డ పీడిత జనం హాహాకారాలే విన్పించేవి.నల్లజాతికి చెందిన ప్రజల్ని బానిసలుగా చేసుకున్న అరబ్బు అసమసమాజం స్త్రీలను పశువుల కన్నా హీనంగా చూసేది.సరిగ్గా అదే కాలంలో యావత్ ప్రపంచం ఇలాంటి అవలక్షణాలతో అంధకారంలో ఉండేది. ఇలాంటి సమయంలో అరేబియాలోని మక్కాలో వీటిని నిరసిస్తూ ఓ విప్లవ స్వరం విన్పించింది.ఆ స్వరమే ఇస్లాం ప్రవక్త ముహమ్మద్(స).

ఆయన తన ప్రగతిశీల భావాలతో యావత్ సమాజాన్ని మేల్కొలిపారు.నాటి సమాజంలోని పేదలు,దళితులు, పీడితులు ఆయన్ని అనుసరించారు.పుట్టుకరీత్యా మనుషుల్లో అధికులు,అల్పులు లేరు.తెల్లజాతి వారికి నల్లజాతి వారిపై ,నల్లజాతి వారికి తెల్లజాతి వారిపై,అరబ్బులకు అరబ్బేతరులకు,అరబ్బేతరులకు అరబ్బులపై కాని ఎలాంటి ఆధిక్యత లేదు.అల్లాహ్ దృష్టిలో మానవులంతా సమానులే. నేను మొత్తం మానవజాతికి సన్మార్గం చూపేందుకు,హితోపదేశం గరిపేందుకు వచ్చిన అంతిమ దైవప్రవక్తను. మనిషి తలవంచాల్సింది ఆ సృష్టికర్తకే తప్ప సృష్టితాలకో,ధనికులకో,పెత్తందార్లకో కాదు అంటూ ఏకేశ్వరత్వానికి, సామాజిక సమానత్వంకై ప్రవక్త ముహమ్మద్(స)ఇచ్చిన పిలుపు అరబ్బు ధనిక సర్దార్లకు ఆగ్రహం తెప్పించింది.అప్పటినుండి ఆయనపై భౌతిక, మానసిక దాడులు మొదలయ్యాయి. ఆయన వేటికీ వెరవలేదు.ఒక్కోసారి బహుదైవారాధకులు విసిరిన రాళ్ల దెబ్బలతో శరీరం రక్తసిక్తమయ్యేది.ఒంటె పేగులు తెచ్చి ఆయన మెడలో వేసి లాగేవారు.కానీ ఆయన ఎవ్వరినీ శపించేవారు కాదు.చివరికి ఆయన వారిపై చూపిన ప్రేమ ముందు కఠినాతికఠినమైన అరబ్బు సమాజం తలవంచక తప్పలేదు.క్రమంగా మొత్తం అరేబియా సమాజం ఆయన అనుసరణీయ సమాజమైంది.

అప్పటినుండి ఇస్లాం ప్రవక్త సాధించిన సామాజిక సమానత్వం మొత్తం ప్రపంచాన్ని నివ్వెరపర్చింది.అప్పటివరకూ బానిసలుగా పరిగణించబడ్డ నీగ్రోజాతి ప్రజలు అరబ్బులకు సమానమయ్యారు.అత్యంత పవిత్రమైన కాబా మస్జిద్ పైకప్పుపై నల్లజాతికి చెందిన బిలాల్(ర)ను ఎక్కి తొలి అజాన్ ఇవ్వమని ప్రవక్త ఆదేశించారు. హజ్రత్ బిలాల్ కళ్లు అశ్రుపూరితాలయ్యాయి.ఎంతో ఉద్వేగంతో ఆయన అజాన్ ఇస్తుంటే అగ్రవర్ణ భావజాలం కల అరబ్బులలో కలకలం రేగింది.అప్పుడు ప్రవక్త వారిని ఉద్దేశించి 'మనం అల్లాహ్ కు కృతజ్ఞతలు తెల్పుకోవాలి.ఆయన మిమ్మల్ని అజ్ఞాన కాలపు చెడుల నుండి,అహంకారాల నుండి రక్షించాడు అని పలకగా అరబ్బుల హృదయాలు పశ్చాత్తాపంతో కరిగిపోయాయి క్షమాపణ కోరారు.అప్పటినుండి అరబ్బులు నీగ్రో ప్రజల ముందు నిలబడి ఓ నా ప్రియమైన సోదరా!అంటూ గౌరవించేవారు.అంతేకాక తమ కుమార్తెలను నీగ్రోలకు ఇచ్చి వివాహాలు చేసేవారు.కనుకే ప్రఖ్యాత యూరోపియన్ చరిత్రకారుడు లామర్టైన్ తన 'హిస్టరీ ఓలా టర్క్'లో ప్రవక్త ముహమ్మద్(స)ను ఇలా ప్రస్తుతించాడు."ప్రపంచంలో ప్రతిభావంతులైన వారు ఆయుధాలు సృష్టించారు.చట్టాలు చేసారు.రాజ్యాలు స్థాపించారు.అవన్నీ భౌతిక శక్తియుక్తులకు సంబంధించినటువంటివి కనుకనే అవన్నీ అనతికాలంలోనే కూలిపోయాయి.కాని ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ తన నైతికశక్తితో మహాసైన్యాల పునాదులు కదిలించడమే గాక లక్షలాది మనుషుల్ని చలింపజేశాడు.అన్నిటికంటే ముఖ్యంగా బలిపీఠాల్ని,దేవతలను,మతాలను,భావాలను,నమ్మకాలను,ఆత్మలను స్థానభ్రంశం చేశాడు".

మొత్తం పరిస్థితులు మారిపోయి యావత్ అరేబియా సమాజం ఆయన జీవించి ఉన్న కాలంలోనే ఆయన వెనుక నడుస్తున్నా అంతిమ ప్రవక్త ముహమ్మద్(స) నిరాడంబరత,స్వచ్ఛత మారలేదు.పగలంతా పరిశ్రమించి మెత్తటి పరుపులపై గాక ఖర్జూరపు చాపపై పడుకునేవారు.స్త్రీలు మన తల్లులు,చెల్లెళ్లు,కూతుర్లు అంటూ స్త్రీల హక్కుల గురించి మాట్లాడేవారు.ధర్మం ప్రకారం పురుషులకు కల అన్ని హక్కులు స్త్రీలకూ ఉన్నాయని చెప్పి అరబ్బు పురుష సమాజాన్ని సంస్కరించారు.ప్రతి పురుషుడు తన గృహంలో ప్రవేశించే ముందు తన భార్యకు సలాం చేసి మరీ వెళ్లాలని చెప్పి పురుషాహంకారాన్ని తుత్తునియలు చేశారు.బాల్యంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఓ అనాధ బాలునిగా మొదలైన ఆయన జీవితం ప్రవక్తగా మక్కా నుండి బహిష్కరించబడి ఓ వలసవాసిగా సాగి మానవ జీవన మూలాలకు సంబంధించిన అత్యున్నత సత్యాలను కనుగొన్నది.తన జీవితపర్యంతం దుర్మార్గుల హింసకు గురౌతూ కూడా శాంతి,ప్రేమ,కరుణలతో తన జీవితకాలంలోనే తన చుట్టూ ఉన్న సమాజాన్ని మార్చిన ధీరోదాత్త ప్రవక్త ముహమ్మద్(స).ఆయన సత్యసంధతను,కరుణను ప్రత్యక్షంగా పొందిన ఆయన అనుచరులు తమపై అరబ్బు సర్దార్ల నుండి ఎన్ని విపత్తులు వచ్చినా ,చివరికి ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించారే తప్ప ప్రవక్తను వీడలేదు.అరేబియా సర్దార్లు ఖబ్బాబ్ బిన్ అర్త్ అనే ప్రవక్త సహచరుడ్ని కణకణలాడే నిప్పు కణాలపై నిలబెట్టి అతని శరీరం లోని కండరాలను క్రూరంగా కోస్తూ ఇప్పుడు నీకేమనిపిస్తుంది?నీ స్థానంలో ముహమ్మద్ ఉండి నీకు నీ పిల్లాజెల్లలతో సుఖంగా ఉండాలని లేదా?అంటూ అవహేళన చేస్తుంటే అతను -నేనే కాదు యావత్ నా కుటుంబాన్ని ముహమ్మద్(స)చూపిన మార్గంలో ధారపోసేందుకు సిద్ధమే తప్ప తన ప్రవక్తకు చిన్న ముల్లు గుచ్చుకున్నా సహించలేనని బదులిస్తాడు.అందుకే ప్రసిద్ధ భారతీయ రచయిత దివాన్ చంద్ శర్మ తన"పాఫెట్స్ ఆఫ్ ది ఈస్ట్"లో "ముహమ్మద్ దయాస్వరూపుడు.ఆయన ప్రభావాన్ని ఆయన చుట్టూ ఉండే వారు గ్రహించారు.మరెప్పుడూ దాన్ని మరువలేకపోయారు"అంటాడు. ప్రపంచానికి మానవీయ,ఆర్థిక, సామాజిక, రాజకీయ,సాంస్కృతిక,నైతిక విలువలను బోధించిన అంతిమ దైవప్రవక్త తుదిశ్వాస విడిచే సమయంలో ఆయన ఒంటిపై ఉన్న బట్టలకు ఎన్నో అతుకులు.ఇంట్లో దీపం వెలిగించేందుకు నూనె లేని పరిస్థితి. కానీ ఆయన వెలిగించిన జ్ఞానజ్యోతి భూమి మూలమూలల్లోకీ ప్రసరించడం మానవజాతి చరిత్రలోనే ఓ మహాద్భుతం.

వ్యాసకర్త : కవి కరీముల్లా, వినుకొండ




## ఆధార్ కార్డులో అడ్రస్ అప్ డేట్ చేసే విధానం...

- మొదట ఆధార్ వెబ్‌సైట్ ఓపెన్ చేయండి.
- ఆ తర్వాత మై ఆధార్ సెక్షన్‌లోకి వెళ్లాలి. ఇందులో అప్‌డేట్ యువర్ ఆధార్ అనే ట్యాబ్ ఉంటుంది.
- అప్‌డేట్ యువర్ ఆధార్ అడ్రస్ ఆన్‌లైన్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి.
- ఇప్పుడు ప్రొసీడ్ టు అప్‌డేట్ అడ్రస్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దీనిపై క్లిక్ చేయండి.
- మీ ఆధార్ నెంబర్ లేదా వర్చువల్ ఐడీ, క్యాప్చా ఎంటర్ చేయాలి.
- ఆ తర్వాత సెండ్ ఓటీపీపై క్లిక్ చేస్తే.. మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది.
- ఓటీపీ ఎంటర్ చేసి లాగిన్ అవ్వాలి. తర్వాత ప్రూఫ్ అప్‌లోడ్ చేసి సబ్మిట్ మీద క్లిక్ చేయండి.
- వెబ్సైటు: https://uidai.gov.in

## అనసూయ డ్రెస్సింగ్‌పై కోట వివాదాస్పద కామెంట్స్..





**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్ బుల్లితెర యాంకర్‌గా రాణిస్తూనే ఇటూ వెండితెరపై అందాలు ఆరబోస్తూ ఉంటుంది. తనదైన యాంకరింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అనసూయ గ్లామర్ విషయంలో హీరోయిన్లకు సైతం పోటీ ఇస్తుంది. సోషల్ మీడియాలోనూ హాట్ ఫోటో షూట్‌లతో రెచ్చిపోయే అనసూయ టీవీ షోలతో పాటు సినిమాల్లోనూ తనదైన స్టైల్‌లో అలరిస్తుంది.

అంతా బాగానే ఉన్నా ఆమె డ్రెస్సింగ్‌పై మాత్రం ఓ వర్గం ప్రేక్షకుల నుంచి నేటికీ విమర్శలు వస్తూనే ఉంటాయి. ఇద్దరు పిల్లల తల్లి అయ్యి ఉండి ఆ బట్టలేంటి అంటూ కొందరు నెటిజన్ల నుంచి ట్రోల్స్‌ను ఇ ప్పటికీ ఎదుర్కుంటున్నారు. తాజాగా అనసూయ డ్రెస్సింగ్ స్టైల్‌పై సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు వివాదాస్పద కామెంట్స్ చేశారు. అనసూయ మంచి డ్యాన్సరే కాక మంచి నటి అని, అయితే ఆమె వేసుకునే బట్టలు మాత్రం తనకు నచ్చవని కామెంట్ చేశారు.

ఇటీవలె ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. అనసూయ లాంటి అందమైన అమ్మాయి ఎలా ఉన్నా జనాలు చూస్తారు. అలాంటి బట్టలు వేసుకోవాల్సిన పనిలేదు. ఆమె చక్కటి నటి. కానీ ఆమె డ్రెస్సింగ్ నాకు నచ్చదు. ఆమె మీద గౌరవం ఉంది కాబట్టే డ్రెస్సింగ్ మారిస్తే బావుంటుందని అంటున్నాను అని పేర్కొన్నారు. ప్రస్తుతం కోట చేసిన ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ఎలక్ట్రిక్ వాహన మార్కెట్లోకి దూసుకొస్తున్న కొత్త కంపెనీలు

ముంబై: ఎలక్ట్రిక్ మార్కెట్లో రోజు రోజుకి వేడెక్కిపోతుంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం ఈవీ తయారీ కంపెనీల పాలిట వరంలా మారింది. మార్కెట్లోకి కొత్త కొత్త కంపెనీలు దూసుకొస్తున్నాయి. ముంబైకి చెందిన స్టార్టప్ ఎర్త్ ఎనర్జీ ఈవీ డిమాండ్ పెరగడంతో మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా వంటి 10 రాష్ట్రాల్లో పంపిణీదారులను నియమించినట్లు తెలిపింది. ఏడాదికి 37,000 మంది వారి వాహనాల కొనడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిపింది. 2017లో ప్రారంభమైన ఈ స్టార్టప్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు, స్కూటర్లు, వాణిజ్య వాహనాలు, అటానమస్ వెహికల్ తయారీపై దృష్టి సారిస్తుంది.

ముంబైలో 20,000 చదరపు అడుగుల గ్రీన్ ఫీల్డ్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇంకా అదనంగా 20,000 చదరపు అడుగులకు విస్తరించవచ్చు. మహారాష్ట్రలో వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 46,000 యూనిట్లు అని కంపెనీ ప్రకటన తెలిపింది. ఎర్త్ ఎనర్జీ సీఈఓ, ఫౌండర్ రుషి సెంఘానీ మాట్లాడుతూ.. "ఎర్త్ ఎనర్జీ ఈవి ఆశయం ఏమిటంటే, కేవలం వాహనాలను మాత్రమే తయారు చేయడమే కాకుండా దేశంలోని ఈవీ తయారీ మౌలిక సదుపాయాలు %డ% సామర్థ్యాలను అభివృద్ధి చేస్తాము" అని



అన్నారు. కంపెనీ తన స్థానిక వెండర్లు, సప్లై చైయిన్, డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ కూడా ఏర్పాటు చేస్తుందని పేర్కొంది. ఎర్త్ ఎనర్జీ వాహనాలు ప్రభుత్వం, ప్రైవేట్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న అన్ని పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లకు అనుగుణంగా ఉన్నాయి. ఈ కంపెనీ మూడు ఎలక్ట్రిక్ వాహనలను మార్కెట్లోకి తీసుకొని వచ్చింది. ఇందులో రెండు బైక్స్, ఒక ఎలక్ట్రిక్ స్కూటర్ ఉంది.

## ధర్మ ప్రచార నిధి ఏర్పాటు...



- **దేవాదాయ శాఖకు స్వరూపానందేంద్ర స్వామి సూచన**
- **స్వామీజీని కలిసిన దేవాదాయ మంత్రి, ఉన్నతాధికారులు**

**రాజధాని వార్తలు, విశాఖ:** ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయ శాఖ ప్రత్యేకంగా ధర్మ ప్రచార నిధిని ఏర్పాటు చేసుకోవాలని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి సూచించారు. వాడవాడలా హిందూ ధర్మ ప్రచారం సాగేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. శాఖాపరంగా ధర్మ ప్రచారం చేపడితే సత్ఫలితాలు సాధించవచ్చని దేవాదాయ శాఖకు సూచించారు. దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణీ మోహన్, కమిషనర్ హరి జవహర్ విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. సుదీర్ఘ సమయం పాటు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానందేంద్ర స్వాములతో చర్చించారు. ఆలయాల భద్రత కోసం నియమించిన ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి పోలీసు శాఖ ద్వారా శిక్షణను ఇప్పించాలని స్వరూపానందేంద్ర స్వామి సూచించారు.

దేవాదాయ శాఖలో లోపాల కారణంగా ఆలయాల్లో ఎదురవుతున్న అనేక సమస్యలను స్వామీజీ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఆలయ వ్యవస్థలో పరిపాలనా పరమైన లోపాలను సరిదిద్దుకోవడానికి ఉద్యోగస్తుల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. ప్రధాన దేవాలయాల ప్రచార రథాలకు మరమ్మతులు చేయించి, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా హిందూ ధర్మ ప్రచారం నిర్వహించాలన్నారు. శాఖాపరంగా హిందూ ధర్మ ప్రచారం చేపట్టడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.

ధర్మ ప్రచారం కోసం విశాఖ శ్రీ శారదాపీఠం పెద్ద ఎత్తున కసరత్తులు చేపట్టిందని, ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని వివరించారు. హిందూ ధర్మ ప్రచారాన్ని కులాలకు అతీతంగా చేపట్టేందుకు వీలుగా ఆ ప్రణాళిక ఉంటుందన్నారు. దేవాలయ సాహిత్యం, కవీశ్వరుల రచనలను వెలుగులోకి తీసుకురావాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు స్వరూపానందేంద్ర స్వామి సూచించారు. పురాణ సభలను ఏర్పాటు చేసి, ఎంపిక చేసిన పండితుల ద్వారా ఆలయాల చరిత్ర, స్థల పురాణం, దేవతామూర్తుల మహిమలను పుస్తకరూపంలో తీసుకు రావాలన్నారు. త్వరితగతిన ఆగమ సలహామండలి ఏర్పాటు చేయాలని, ఆలయాల్లో అర్చనా విధులు, కైంకర్యాల విషయంలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. దేవాలయ పరిపాలనా సంస్థ(సీతా) ద్వారా ధర్మకర్తల మండళ్ళు, ఆలయాధికారులకు అవగాహన, శిక్షణ తరగతులను నిర్వహించాలని సూచించారు. విశాఖ శ్రీ శారదాపీఠం త్వరలో చేపట్టబోయే అర్చక సమ్మేళనం, సింహాచలం పంచ గ్రామాల సమస్య తదితర అంశాలపై అధికారులతో స్వరూపానందేంద్ర స్వామి చర్చించారు. స్వామీజీ చర్చించిన అంశాలపై దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీ మోహన్, కమిషనర్ హరి జవహర్ సానుకూలంగా స్పందించారు. త్వరితగతిన పరిష్కరిస్తామని విన్నవించారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంగళగిరి వారిచే రక్త దాన శిబిరము

**రాజధాని వార్తలు, మంగళగిరి:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంగళగిరి వారిచే రక్త దాన శిబిరము




పోలీసుల త్యాగనిరతి అమోఘమైనది. పోలీసులు నిరంతరం జాగృతంగా ఉండి శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమించడంవలన మాత్రమే ప్రజలందరూ ప్రశాంతంగా జీవించగలుగుతున్నారు. విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ వారి త్యాగాలను గౌరవించడం మనందరి బాధ్యత.

అక్టోబరు 21న జరుపబడే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంగళగిరి వారిచే రక్త దాన శిబిరము నిర్వహించబడుతుంది. మంగళగిరి గౌతమబుద్ధరోడ్డు లోని ఈద్గా కమ్యూనిటీ హాలులో అక్టోబరు 21, గురువారం మధ్యాహ్నం 3:00గంటలకు ఈ రక్త దాన శిబిరము ప్రారంభమౌతుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు జ×ణ శాఖ అడిషనల్ డిజిపి పివి సునిల్ కుమార్, మంగళగిరి మీరా శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి గుంటూరు జిల్లా శాఖ ఛైర్మన్ డా.వడ్లమాని రవి,వైస్ ఛైర్మన్ పి రామచంద్ర రాజు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో అందుబాటులో కల అధునాతన సాంకేతికతతో, ఒక్క రక్తదాత ఇచ్చిన రక్తం నుండి ఎఱ్ఱరక్తకణాలు, ప్లాస్మా ,ప్లేట్లెట్లను సేకరించి ప్రాణాపాయస్థితిలో ఉన్న ముగ్గురు వేరువేరు పేషెంట్లకు ఉపయోగించి వారిప్రాణాలను రక్షించవచ్చు.

రెడ్ క్రాస్ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి దాతకు, ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు కలిగిన రెడ్ క్రాస్ సంస్థ లో భాగమైన గుంటూరు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారిచే జారీచేయబడిన సర్టిఫికేట్ ప్రధానం చేయయబడుతుంది.

నమోదు చేసుకోవడం ఎలా ?

ఈ క్రింది లింకు క్లిక్ చేసి, రక్తదాతలు తమ పేర్లను నమోదుచేసుకొనవలసినదిగా మనవి. https://docs.google.com/forms/d/e/1FAIpQLScSuY2LTS2loqlaICEu9FVKEe1z3HE9gncO887R0NcSKHYbYQ/viewform?usp=sf_link

మంగళగిరి రెడ్ క్రాస్ మొబైల్ నంబరు 9492085544 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ మెసేజ్ పంపడంద్వారా కూడా రక్తదాతలు తమ పేర్లను నమోదు చేసుకొనవచ్చు. మంగళగిరి రెడ్ క్రాస్ ఫేస్ బుక్ పేజ్ అతీఎం.ఎవ్రశ్రీ ను సందర్శించి కూడా రక్తదాతలు తమ పేర్లను నమోదుచేసుకొనవచ్చు.ముందుగా నమోదుచేసుకొన్న రక్తదాతలకు వారిపేరు ముద్రించి సిద్దంచేయబడిన సర్టిఫికేటు రక్తదానానంతరం ప్రధానం చేయయబడుతుంది.

మంగళగిరి రెడ్ క్రాస్ సభ్యులు, రక్తదానం పట్ల పోలీసుల సేవానిరతి పట్ల ప్రజలకు అవగాహన పెంపొందించి రక్త దాతలను సమీకరించవలసినదిగా మనవి. కనీసం ఐదుగురు రక్తదాతలను సమీకరించినవారి సేవాదృక్పదాన్ని గౌరవిస్తూ, వారిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంగళగిరి వారు 'రెడ్ క్రాస్ అంబాసిడర్' సర్టిఫికేట్ తో సత్కరిస్తారు.

ప్రభుత్వ ప్రీ-మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహము (హాస్టల్)
6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే మైనారిటీ విద్యార్థులకు ఈ వసతి గృహములో 100 మందికి చేరుటకు అవకాశము కలదు.
అర్హతలు: ఏదేని మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉండాలి. (ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, సిక్కులు అయి ఉండాలి), తల్లితండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలలో రూ.1లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షలలోపు ఉండాలి. తెల్ల రేషన్ కార్డు దారులై ఉండాలి. నాన్ లోకల్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఎస్.సి., ఎస్.టి., బి.సి, ఓ.సి విద్యార్థులకు 10%, వికలాంగులకు 3% సీట్లు రిజర్వు చేయబడినవి.
సదుపాయాలు: ఈ వసతి గృహమునందు విద్యార్థులకు ఉచిత వసతితో పాటు, భోజనము, పాలు, గ్రుడ్లు, రాగిజావ, దుస్తులు, బెడ్‌షీట్స్, నోట్‌బుక్స్ మరియు కాస్మోటిక్స్ తదితర వసతులు కల్పించబడును.
వివరములకు సంప్రదించవలసిన చిరునామా:
జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి కార్యాలయం, గోపాలరెడ్డి రోడ్, స్టేట్ గెస్ట్‌హౌస్ కాంపౌండ్, విజయవాడ, ఫోన్ : 0866-2975206.
వసతి గృహ సంక్షేమాధికారి, డో.నెం. 39-5-7a, మస్జిద్ వీధి, దర్గాహ ఇస్లామియ హైస్కూల్ ఎదురుగా, లబ్బీపేట, విజయవాడ. సెల్ : 8008234928.

## హైకోర్టు బార్ జాయింట్ సెక్రటరీగా...

గుంటూరు: హైకోర్టు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన కాసిం సాహెబ్‌ని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఆఫీసులో సన్మానిస్తున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బషీర్ అహ్మద్, గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అల్తాఫ్ హుస్సేన్, యూనుస్, చిలకలూరిపేట పార్టీ అధ్యక్షులు ఖాదర్ సాబ్



ముస్లిం యూత్ లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్తాద్ అమానుల్లాఖాన్ తదితరులు

## వదంతులను నమ్మవద్దు

- **విద్యుత్ కోతలపై సామాజికమాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దు -కె.సంతోషరావు, సిఎండి, ఈపిడిసిఎల్**

**రాజధాని వార్తలు,విశాఖపట్నం:** విద్యుత్ కోతలపై సామాజికమాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఈపిడిసిఎల్) వినియోగదారులకు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు విజ్ఞప్తి చేసారు. దసరా పండగ తర్వాత శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా (పవర్ కట్) ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ అమల్లోకి వస్తాయని సామాజికమాధ్యమాల్లో వస్తున్నట్లు సిఎండి దృష్టికి రావడంతో అటువంటి కోతలేవీ లేవని సిఎండి కె.సంతోషరావు స్పష్టం చేసారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైనటువంటి బొగ్గు నిల్వలను రాష్ట్రప్రభుత్వం సమకూర్చడం వలన విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేవని సిఎండి పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా పరిస్థితిపై ఎటువంటి సమాచారం ఉన్నా సామాజిక మాధ్యమాల ద్వారా కాకుండా వినియోగదారులకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అధికారకంగా తెలియచేస్తామన్నారు.

## రికార్డ్ సేల్స్, ప్రతిరోజు 400 అపార్ట్‌మెంట్ల రిజిస్ట్రేషన్లు

కరోనా మహమ్మారి ఇళ్ల కొనుగోలు దారుల ఆలోచనల్ని పూర్తిగా మార్చేసింది. గతంలో అఫార్డబుల్ హౌస్‌లను కొనుగోలు చేసేందుకు ఇష్టపడే వారు. కానీ ఇప్పుడు వారి ఆలోచన మారింది. లగ్జరీ మాత్రం మిస్ అవ్వకూడదనేలా ఆలోచిస్తున్నారని సీఐఐ-అనరాక్ కన్స్యూమర్ సర్వే తెలిపింది. ఈ క్రమంలో దసరా సందర్భంగా పలు బ్యాంకులు హోం లోన్లపై వడ్డీరేట్లతో పాటు స్టాంప్ డ్యూటీ రుసుము తగ్గించడంతో భారీ ఎత్తున ఇళ్ల కొనుగోళ్లు జరిగినట్లు తేలింది.

ఈ స్టడీలో దసరా నవరాత్రి సందర్భంగా ముంబైలో ప్రతి రోజు 400కి పైగా అపార్ట్‌మెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. బ్యాంకులు తక్కువ వడ్డీకే హోంలోన్లను ఆఫర్ చేయడంతో అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 15 మధ్యకాలంలో రియల్టీ ఎక్స్‌పర్ట్స్ అంచనాల్ని తల్లకిందులు చేస్తూ సుమారు 3,205 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా తన స్టడీలో పేర్కొంది.ఇక ఆగస్ట్ నుంచి సెప్టెంబర్ దసరా పండుగ మధ్య కాలంలో ప్రతి రోజు 219 నుంచి 260 యూనిట్ల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు స్పష్టం చేసింది. ఆగస్ట్ నెలకంటే అక్టోబర్ 13 వరకు ఇళ్ల సేల్స్ 17శాతం పెరిగాయి. అక్టోబర్ మొదటి రెండు వారాల్లో 4,052 యూనిట్ల ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా స్టడీ నిర్ధారించింది.

Reachout to 2 Lakh readers via Rajadhani Vartalu
Call us : 9440662699

'S' Rice Suppliers
"Eat Healthy Rice"
Vijayawada
9849741984

COVID HELPLINE 104, STATE CONTROL NUMBER:0866 2410978

- Vijayasri blood Bank: 08662433199, 6633199
- Vijaya Food Products,Mangalagiri Ph:08645-275786
- MadinaStores Unani Medicine,Vijayawada, Ph:9505653931, 8639973395

Funky Fox-Readymade Garment Retailers, Vijayawada: 094935 51595

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com